ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -168 పేజీలు - 08 వెల - 04/- గురువారం 10 ఏప్రిల్ 2025

## హైదరాబాద్, అమరావతి మధ్య గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే

- తెలుగు రాష్ట్రాలకు కేంద్రం శుభవార్త... గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకు గ్రీన్ సిగ్నల్
- తాజాగా రోడ్డు నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్
- ఏపీ, తెలంగాణ మధ్య కనెక్టివిటీని పెంచేందుకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం



**అమరావతి,**,ఏప్రిల్ 09 ఆంధ్ర ప్రగతి :కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాలకు శుభావార్త చెప్పింది. ఏపీ, తెలంగాణ మధ్య కనెక్టివిటీని పెంచేందుకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మించాలని నిర్ణయించింది. హైదరాబాద్, అమరావతి మధ్య దీన్ని నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా తాజాగా రోడ్డు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డీపీఆర్‌లు సిద్ధం చేసి పనులు ప్రారంభించనుంది. అటు, త్వరలోనే అమరావతి రింగ్ రోడ్డు ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఈ ఆర్‌ఆర్‌కు ఉత్తరభాగం నుంచి హైవే నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం.

# సుంకాలకు బ్రేక్..!



- ప్రతీకార సుంకాలకు బ్రేక్ అమలు 90 రోజులు నిలుపుదల
- చైనా మినహా 75కు పైగా దేశాలకు ఊరటనిస్తూ ట్రంప్ ప్రకటన
- అప్పటిదాకా 10 శాతమే వసూలు చేస్తామని వెల్లడి
- తమపై చైనా విధించిన 84 సుంకానికి ప్రతిగా..
- ఆ దేశంపై టారిఫ్ 125 శాతానికి పెంచేస్తూ నిర్ణయం
- ట్రంప్ ప్రకటనతో దూసుకుపోయిన అమెరికా మార్కెట్లు
- సుంకాలపై తమతో ఒప్పందాలు కుదుర్చుకునేందుకు
- పలుదేశాల నేతలు తహతహలాడుతున్నారని వ్యాఖ్య
- ప్లీజ్ సర్ ప్లీజ్ అంటూ ప్రాధేయపడుతున్నారని వెల్లడి

**వాషింగ్టన్,ఏప్రిల్ 09 ఆంధ్ర ప్రగతి** :అమెరికా ప్రతీకార సుంకాల బాదుడు నేపథ్యంలో ఆ దేశంతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకునేందుకు ప్రయత్నిస్తున్న దేశాలకు ఉపశమనం కలిగించే నిర్ణయాన్ని ట్రంప్ తీసుకున్నారు. తన సూచన మేరకు అమెరికాపై ఎలాంటి ప్రతీకార సుంకాలూ విధించని 75కుపైగా దేశాలకు.. సుంకాల అమలును 90 రోజులపాటు నిలిపివేస్తున్నట్టు ప్రకటించారు. ఈ 90 రోజులూ ఆయా దేశాల ఉత్పత్తులపై నామమాత్రంగా 10 శాతం దిగుమతి సుంకాలను వసూలు చేస్తామని వెల్లడించారు. వాస్తవానికి ట్రంప్ ప్రకటించిన ప్రతీకార సుంకాలు బుధవారం ఉదయం నుంచి అమల్లోకి రావాల్సి ఉంది. ట్రంప్ నిర్ణయంతో అది వాయిదా పడినట్టయింది. అదే సమయంలో.. ఢీ అంటే ఢీ అంటూ తమకు పోటీగా సుంకాలను విధిస్తున్న చైనాపై ట్రంప్ మరింత భారం మోపారు! అమెరికా తమపై సుంకాల భారాన్ని 104 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో.. మిగతాది 2లో...

## టిడిపి నేతల వ్యాఖ్యలు గర్హనీయం



2లో

- కొందరు పోలీసుల తీరుపైనే జగన్ విమర్శలు
- మాట తప్పిన చంద్రబాబును చీటర్ అనాల్సిందే
- మాజీమంత్రి అబంటి రాంబాబు ఫైర్

## మోడీని తప్పిస్తేనే దేశానికి మోక్షం..!



అహ్మదాబాద్ కాంగ్రెస్ సభలో రేవంత్ వ్యాఖ్యలు

- మోడీతో దేశానికి తీవ్ర నష్టం
- రాహుల్ ఆదేశాలతో కులగణన చేపట్టాం
- తెలంగాణ విముక్తికి పటేల్ కారణం
- తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ ధన్యురాలు



అహ్మదాబాద్,,ఏప్రిల్ 09 ఆంధ్ర ప్రగతి : ప్రధాని మోదీ మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విభజించాలని చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. మోడీని తప్పిస్తే తప్ప దేశానికి విముక్తి లేదని అన్నారు. గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ గాడ్సే సిద్దాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని రేవంత్ విమర్శించారు. దేశ యువత ఏకం కావాల్సిన సమయమొచ్చిందన్నారు. యువతకు గాంధీ బాటలో నడుస్తూ.. మోదీ, గాడ్సేలను ఓడించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అంటే ప్రధాని మోదీకి భయం..మోదీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాడనే లోక్‌సభలో రాహుల్ గాంధీకి మైక్ ఇవ్వలేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వంలో మోదీకి, అమిత్ షాకు ఉద్యోగాలు వచ్చాయి తప్ప.. నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం కూడా రాలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. నెహ్రూ నేతృత్వంలో పటేల్ నిజాం నుంచి తెలంగాణకు విముక్తి కలిగించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియాగాంధీ.. దేశాన్ని విభజించడమే మోదీ లక్ష్యం అందుకే తెలంగాణలో బీజేపీని, మోదీని అడుగు పెట్టనివ్వం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మిగతాది 2లో...

## కీలక వడ్డీరేట్లను సవరించిన ఆర్‌బిఐ

- వరుసగా రెండోసారి వడ్డీ రేట్లు సవరించిన ఆర్‌బీఐ
- రెపో రేటుపై 25 బేసిస్ పాయింట్లు తగ్గింపు
- 6.25 నుంచి 6 శాతానికి దిగొచ్చిన రెపో రేటు
- హెూమ్, వెహికల్, పర్సనల్ రుణాలపై తగ్గనున్న వడ్డీరేట్లు



ముంబై,,,ఏప్రిల్ 09 ఆంధ్ర ప్రగతి : విశ్లేషకుల అంచనాలను నిజం చేస్తూ కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ మళ్లీ సవరించింది. వరుసగా రెండోసారి రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం వెల్లడించారు. దీంతో రెపో రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి దిగొచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనూ కీలక వడ్డీరేట్లను కేంద్ర బ్యాంకు 25 బేసిస్ పాయింట్లు- తగ్గించిన సంగతి తెలిసిందే. మిగతాది 2లో...

## కోలుకుంటున్న మార్క్ శంకర్



- మరో మూడు రోజులు
- ఆస్పత్రిలోనే చికిత్స
- - మార్క్ ఫోటోను విడుదల చేసిన కుటుంబ సభ్యులు

2లో

## పెట్రోల ధరలతో కేంద్రం ఆర్థిక దోపిడీ

- సెస్సు వసూళ్లతో సొంత రాజకీయ ప్రచారాలు
- సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న మోడీ
- పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి
- కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరికి కెటిఆర్ లేఖ



హైదరాబాద్,ఏప్రిల్ 09 ఆంధ్ర ప్రగతి ::పెట్రోల్ రేట్లను సెస్సుల రూపంలో పెంచుతూ మోదీ ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక దోపిడికి పాల్పడుతూ రాష్ట్రాల హక్కులను కబళిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. వసూలైన సెస్సులతో మౌలిక సదుపాయాలను కల్పించకుండా తమ సొంత రాజకీయ అజెండా ప్రచారాల కోసం వినియోగిస్తున్నారని మండిపడ్డారు. మిగతాది 2లో...

## జే బ్రాండ్లతో వేల మంది ప్రాణాలు కోల్పోయారు

- గత జగన్ ప్రభుత్వ నిర్వాకంతో తీవ్ర నష్టం:కొల్లు రవీంద్ర
- జగన్ లిక్కర్ వ్యాపారం మొత్తాన్ని చేతుల్లోకి తీసుకున్నారన్న రవీంద్ర
- డిస్టిలరీలు, మద్యం షాపులను హస్తగతం చేసుకున్నారని మండిపాటు
- నూతన ఎక్సైజ్ పాలసీకి తాము శ్రీకారం చుట్టామని వెల్లడి
- ఎక్సైజ్ అధికారుల సమీక్షలో మంత్రికొల్లు రవీంద్ర



2లో

## ఇది కేవలం మా ఇల్లు కాదు... మా నిబద్ధతకు ప్రతీక

- : మంత్రి నారా లోకేశ్,
- అమరావతిలో చంద్రబాబు
- నూతన ఇంటి భూమిపూజ
- హాజరైన నారా లోకేశ్
- ఇది తమ కుటుంబానికి ఎంతో భావోద్వేగభరితమైన రోజన్న లోకేశ్





2లో

# టిడిపి నేతల వ్యాఖ్యలు గర్హనీయం

## మాజీమంత్రి అంబటి రాంబాబు ఫైర్

గుంటూరు,ఏప్రిల్ 09 ఆంధ్ర ప్రగతి :: ఇటీవల లింగమయ్య హత్య అనంతర పరిణామాలపై టీడీపీ నేతలు చేస్తున్న విమర్శలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఘాటుగా స్పందించారు. ముఖ్యమంత్రి జగన్ పై రౌడీ, సైకో అంటూ టీడీపీ నేతలు వ్యాఖ్యానిస్తున్న తీరును ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు అంబటి రాంబాబు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. వీళ్ళు వీళ్ళ ఇష్టం వచ్చినట్లు- మాట్లాడతారా? అంటూ ప్రశ్నించిన అంబటి, చంద్రబాబు గతంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని, ఆయనకే చీటర్ బిరుదు సరిపోతుందని వ్యాఖ్యానించారు. అంబటి మాట్లాడుతూ, రాష్ట్రంలో హత్యలు, హత్యా యత్నాలు జరుగుతున్నాయని, అయితే పోలీసులు వాటిపై సరైన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. కొంతమంది పోలీసులకు అసలు పోస్టింగ్‌లు ఇవ్వరు, కోర్టు వెళ్లినా తప్ప కేసులు నమోదు చేయడం లేదని అన్నారు. అంతేకాదు, ఆయన తానే వ్యక్తిగతంగా కేసుల నమోదు విషయంలో అడిగితే తనపైనే కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. అంబటి తన వ్యాఖ్యలలో డీజీపీపై కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. అనుమతి తీసుకుని కలుసుకోవడానికి వెళ్ళినా ఆయన కలవలేదని అంటూ వ్యాఖ్యానించారు. పోలీస్ వ్యవస్థ కొంతమందికి మాత్రమే సేవలందిస్తోందని ఆరోపించిన ఆయన, అలాంటి వారిని బట్టలూడదీసి నిలబెడతామని అంటూ హెచ్చరించారు. ముఖ్యమంత్రి జగన్ ఇటీవల కొన్ని పోలీసు వర్గాలకు హెచ్చరికలు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేసిన అంబటి, జగన్ ఒక్క సెక్షన్ పోలీసుల గురించి మాత్రమే అన్నారు. గతంలో చంద్రబాబు, లోకేష్, అచ్చెన్నాయుడు ఎలా మాట్లాడారో ప్రజలందరికీ గుర్తుందని అన్నారు.

# మోడీని తప్పిస్తేనే దేశానికి మోక్షం

(మొదటి పేజి తరువాయి)

కాంగ్రెస్ గాంధీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తుంది.దేశ యువత ఏకమై మోదీకి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన -టైం వచ్చిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. దేశంలో కుల గణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణే అని గర్వంగా తెలిపారు. రాష్ట్రంలోని కుల గణనను తాము విజయవంతంగా పూర్తి చేశామని, అదే తరహాలో దేశవ్యాప్తంగా కూడా జనాభా గణనతో పాటు కుల గణన జరగాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం 21 వేల కోట్ల వ్యవసాయ రుణాలను మాఫీ చేశామని వెల్లడించారు. రైతులపై భారం తగ్గించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ నిర్ణయం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీపాలనలో దేశానికి అభివృద్ధి కన్నా మోసం ఎక్కువగా జరిగిందని ఆరోపించారు. రాహుల్ గాంధీతో కలిసి గాంధీ పరివారమంతా పనిచేయాలని రేవంత్ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం, సమానత్వం, నైతికత కోసం పోరాడే నాయకుడిగా రాహుల్ గాంధీని ఆదరించాలని కోరారు. కాగా మోడీ పరివారాన్ని గాడ్సే పరివారంగా అభివర్ణించి తీవ్ర విమర్శలు చేశారు. బ్రిటిష్ వాళ్లు ఎలా దేశ సంపదను లూటీ చేశారో, అదే బాటలో బీజేపీ నాయకులు కూడా నడుస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజల ఆస్తులు ప్రైవేటు కార్పొరేట్‌లకు అప్పగిస్తున్నారని విమర్శించారు. వచ్చే రోజుల్లో దేశం మీద విపరీతంగా పెరుగుతున్న బీజేపీ చెరను తొలగించాలన్న బాధ్యత ప్రతి కార్యకర్త తీసుకోవాలని రేవంత్ పిలుపునిచ్చారు. తెలంగాణలో బీజేపీ అడుగుపెట్టనివ్వకపోవడం తమ గెలుపు సూచిక అని పేర్కొన్నారు.

# కోలుకుంటున్న మార్క్ శంకర్

**మరో మూడు రోజులు ఆస్పత్రిలోనే చికిత్స - మార్క్ ఫోటోను విడుదల చేసిన కుటుంబ సభ్యులు**



అమరావతి,ఏప్రిల్ 09 ఆంధ్ర ప్రగతి :: ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్నకుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. సింగపూర్‌లోని స్కూల్లో చోటు-చేసుకున్న అగ్నిప్రమాదంలో మార్క్ శంకర్ గాయపడ్డ సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో చిన్నారి మార్క్ కాళ్లు, చేతులకు గాయాలు కాగా, ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది. ప్రస్తుతం అతడు సింగపూర్‌లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ అప్పటికప్పుడు సింగపూర్‌కి బయలుదేరి వెళ్లగా.. పవన్ తర్వాత మెగాస్టార్ చిరంజీవి ఫ్యామిలీ కూడా మార్క్‌ని చూడడానికి వెళ్లారు. అయితే తాజాగా మార్క్ శంకర్ ఆసుపత్రిలో కోలుకుంటున్నట్లు ఫొటోను కుటుంబసభ్యులు విడుదల చేశారు. ఈ ఫొటోలో మార్క్ విజయానికి సంకేతం చూపిస్తున్నట్లుగా పోజ్ ఇచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటో ప్రస్తుతం వైరల్‌గా మారింది. మరోవైపు మార్క్ పూర్తిగా కోలుకోవడానికి మూడు రోజులు పట్టనున్నట్లు సమాచారం. గత రాత్రి హైదరాబాద్ నుంచి సింగపూర్‌కు పవన్ కళ్యాణ్ సహా చిరంజీవి దంపతులు వెళ్లారు. పవన్ కళ్యాణ్ నేరుగా ఆసుపత్రికి చేరుకొని మార్క్‌ను కలిశారు. చేతులు, కాళ్లకు కాలిన గాయాలు కావడంతో పాటు, ఊపిరితిత్తులకు పొగ చేరడంతో అత్యవసర వార్డులో చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడ వైద్యులు, అధికారులతో పవన్ కళ్యాణ్ ఇప్పటికే మాట్లాడారు. మార్క్ కోలుకుంటున్నాడని, ఊపిరితిత్తుల దగ్గర పొగ చేరడంతో ఆ కారణంగా తలెత్తే ఆరోగ్యపరమైన ఇబ్బందుల గురించి పరీక్షలు చేస్తున్నామని వారు పవన్ దృష్టికి తీసుకొచ్చారు. మూడు రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలోనే మార్క్‌కు పరీక్షలు చేయాల్సి ఉంటుందని ఆసుపత్రి వైద్యులు వెల్లడించారు. అయితే, తాజాగా మార్క్ శంకర్‌కు సంబంధించిన ఒక ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ ఫోటోలో మార్క్ కాళ్లకు గానీ, చేతులకు గానీ ఇబ్బంది పెట్టే అంత గాయాలు అయితే కనిపించడం లేదు. మోచేతి దగ్గర ఒక కట్టుతో పాటు, ముఖానికి ఆక్సిజన్ సిలిండర్‌తో మార్క్ కనిపిస్తున్నాడు. రెండు చేతులతో థమ్సప్ చూపిస్తూ, తాను బాగానే ఉన్నానని చెప్పే ప్రయత్నం చేస్తున్నట్టు కనిపిస్తోంది.

# మాజీ మంత్రి కాకాణికి హైకోర్టులో షాక్

## కాకాణి ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టేసిన హైకోర్టు

## క్వాష్ పిటిషన్ పై విచారణ 2 వారాలకు వాయిదా

అమరావతి,ఏప్రిల్ 09 ఆంధ్ర ప్రగతి :

క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ కేసులో మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డికి ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. ముందస్తు బెయిల్ ను నిరాకరించింది. పోలీసుల అరెస్ట్ నుంచి రక్షణ కల్పించేందుకు హైకోర్టు నిరాకరించింది. తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ ఆయన దాఖలు చేసిన మరో పిటిషన్ (క్వాష్ పిటిషన్)పై విచారణను 2 వారాలకు వాయిదా వేసింది.

# ఇది కేవలం మా ఇల్లు కాదు... మా నిబద్ధతకు ప్రతీక

**: మంత్రి నారా లోకేశ్, అమరావతిలో చంద్రబాబు ఇంటి భూమిపూజ**

అమరావతి,ఏప్రిల్ 09 ఆంధ్ర ప్రగతి :: రాష్ట్ర రాజధాని అమరావతిలో సీఎం చంద్రబాబు నూతన ఇంటి నిర్మాణానికి నేడు భూమి పూజ జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్రబాబుతో పాటు నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేశ్, బ్రాహ్మణి, దేవాన్ష్ పాల్గొన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంపై లోకేశ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "ఇవాళ నాకు, నా కుటుంబానికి ఎంతో భావోద్వేగభరితమైన రోజుగా నిలిచిపోతుంది. కోట్లాది మంది ప్రజల కలల ప్రతిరూపం రాజధాని అమరావతిలో మా కొత్త ఇంటి నిర్మాణానికి మా నాన్న చంద్రబాబు గారు భూమి పూజ చేయడాన్ని ఎంతో గర్వంగా, కృతజ్ఞతా భావంతో వీక్షించాను. మన రాష్ట్ర భవిష్యత్తు కోసం మా నాన్న ఊహించిన ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతిని నిర్మించాలన్న కలకు ఇది పునరుజ్జీవనం. ఈ పవిత్రమైన కార్యక్రమంలో నా తల్లి భువనేశ్వరి, నా శక్తికి మూలస్తంభం నారా బ్రాహ్మణి, నా ముద్దుల కుమారుడు దేవాన్ష్ తో కలిసి పాల్గొనడం ఒక దీవెన వంటిది. ఇది మా ఇల్లు మాత్రమే కాదు... మా నిబద్ధతకు ప్రతీక. అమరావతిని మర్చిపోలేదు... దీన్ని మరింత బలంగా, మరింత పట్టుదలతో, ఎన్నడూ లేనంత మరింత అందంగా పునర్ నిర్మిస్తున్నాం. మన రాజధాని మళ్లీ పునరుజ్జీవం పొందుతోంది... అలాగే మన ఆంధ్రప్రదేశ్ స్ఫూర్తి కూడా దూసుకుపోతోంది" అంటూ లోకేశ్ పేర్కొన్నారు.

# సుంకాలకు బ్రేక్

(మొదటి పేజి తరువాయి)

చైనా కూడా అమెరికాపై సుంకాలను 84 శాతానికి పెంచుతున్నట్టు బుధవారం ప్రకటించింది. దీంతో అంకుల్‌శామ్ (అమెరికా అధ్యక్షుడు) మరింత రెచ్చిపోయారు. ప్రపంచ మార్కెట్ల పట్ల ఏమాత్రం మర్యాద చూపని డ్రాగన్ దేశంపై.. సుంకాలను 125 శాతానికి పెంచుతున్నట్టు తన సొంత సామాజిక మాధ్యమమైన ట్రూత్ సోషల్ ద్వారా ప్రకటించారు. మిగతా దేశాల్లాగా 90 రోజుల వెసులుబాటు కూడా ఇవ్వకుండా.. ఆ పెంపు తక్షణమే అమల్లోకి వస్తుందని ఆ పోస్టులో ట్రంప్ తేల్చిచెప్పారు. అమెరికాను, ఇతర దేశాలను సుంకాల పేరుతో దోచుకోవడం ఇకపై ఎంతమాత్రం కుదరదనే నిజాన్ని చైనా త్వరలోనే తెలుసుకుంటుందన్న ఆశాభావాన్ని ట్రంప్ వ్యక్తం చేశారు. అంతకుముందు.. అమెరికాపై 84 శాతం సుంకాలను విధిస్తూ తీసుకున్న నిర్ణయం గురువారం నుంచే అమల్లోకి వస్తుందని చైనా ప్రకటించింది. సుంకాల అమలును 90 రోజులపాటు నిలిపివేస్తూ ట్రంప్ తీసుకున్న నిర్ణయంతో అమెరికా మార్కెట్లు దూసుకుపోయాయి. ఎస్ అండ్ పీ 500 సూచీ 8.5 శాతం పెరగ్గా.. డౌజోన్స్ సూచీ 7.2్ర, నాస్‌డాక్ 10.8్ర మేర పెరిగాయి. 2020 నుంచి మార్కెట్లు ఒక్కరోజే ఈ స్థాయిలో పెరగడం ఇదే మొదటిసారి.

అంతేకాదు.. ప్రపంచ వాణిజ్య సంస్థలో అమెరికాకు వ్యతిరేకంగా మరో దావా వేయబోతున్నట్టు వెల్లడించింది. చైనా కంపెనీలతో వ్యాపారం చేసే అమెరికన్ కంపెనీలపై మరిన్ని ఆంక్షలు విధిస్తున్నట్టు తెలిపింది. ఇప్పటికే ఇలా చాలా కంపెనీలపై ఆంక్షలు విధించిన చైనా.. తాజాగా 11 కంపెనీలను ఆ జాబితాలో చేర్చింది. సుంకాలను పెంచడం అమెరికా సమస్యలను పరిష్కరించదని చరిత్ర, గణాంకాలు చెబుతున్నాయని పేర్కొంది. అమెరికా చర్యలు ఆ దేశానికే ముప్పుగా పరిణమిస్తాయని హెచ్చరించింది. సుంకాల పేరుతో అమెరికా తమపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తోందని.. కానీ, అలాంటి ఆధిపత్య చర్యలను తాము ఎన్నటికీ అంగీకరించబోమని చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ స్పష్టం చేశారు. తమ దేశ సార్వభౌమాధికారానికి, భద్రతకు, అభివృద్ధి ఆకాంక్షలకు విఘాతం కలిగించే ఎటువంటి ప్రయత్నాలనూ తాము సహించబోమని.. అమెరికాపై దృఢమైన, శక్తిమంతమైన చర్యలు తీసుకుంటామని ఆయన తేల్చిచెప్పారు. మరోవైపు.. యూరోపియన్ యూనియన్ దేశాలు సైతం అమెరికాపై 25 శాతం సుంకాల విధింపు ప్రతిపాదనకు అనుకూలంగా ఓటువేశాయి. ఈ సుంకాలు ఏప్రిల్ 15, మే 16, డిసెంబరు 1 నుంచి అమల్లోకి రానున్నట్టు వెల్లడించింది.

### కలిసి పనిచేద్దాం.. డ్రాగన్ ప్రతిపాదన!

అమెరికాతో వాణిజ్య యుద్ధం ముదిరిన నేపథ్యంలో డ్రాగన్ దేశం భారతదేశ మద్దతును కోరింది. అమెరికా సుంకాల వేధింపులను ఎదుర్కోవడానికి, కష్టాలను అధిగమించడానికి రెండు అతిపెద్ద అభివృద్ధి చెందుతున్న దేశాలు (భారత్, చైనా) కలిసి నిలబడాలని భారత్‌లో చైనా దౌత్యకార్యాలయ అధికార ప్రతినిధి యు జింగ్ 'ఎక్స్'లో పెట్టిన ఒక పోస్టులో పేర్కొన్నారు. రెండు దేశాల ఆర్థిక, వాణిజ్య సంబంధాలు పరస్పర సహకారం, ప్రయోజనాలపై ఆధారపడి ఉన్నాయని ఆమె గుర్తుచేశారు. అమెరికా అనుసరిస్తున్న సుంకాల వేధింపుల కారణంగా పేద, అభివృద్ధి చెందుతున్న దేశాలు నష్టపోతున్నాయని, ఆవేదన వెలిబుచ్చిన యు జింగ్.. వాణిజ్య, సుంకాల యుద్ధాల్లో విజేతలు ఎవరూ ఉండరని హెచ్చరించారు. సంరక్షణ వాదం, ఏకపక్ష వాదం ఏ రూపంలో ఉన్నా వాటిని ప్రపంచదేశాలన్నీ కలిసి వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. సాక్షాత్తూ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సైతం.. ఇండియా, చైనా మరింత సన్నిహితంగా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ఏప్రిల్ 1న బీజింగ్‌లో మన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ సందర్భంగా వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

# జే బ్రాండ్లతో వేల మంది ప్రాణాలు కోల్పోయారు

తిరుపతి,ఏప్రిల్ 09 ఆంధ్ర ప్రగతి :

గతంలో మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టి 32 వేల కోట్ల అప్పులు చేశారంటూ ఏపీ ఆబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సంచలన వ్యాఖ్యలు చేశారు.. తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీలోని సావేరి సమావేశ మందిరంలో ఎక్సైజ్ అధికారుల రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశం జరిగింది.. ఈ సమావేంలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. 2014-19 మధ్య ప్రజలకు ఇబ్బంది లేని విధంగా టీడీపీ ప్రభుత్వంలో ఎక్సైజ్ పాలసీ తీసుకొచ్చి అమలు చేశాం.. కానీ, 2019- 24 మధ్య కాలంలో ఐదేళ్లుఎ క్సైజ్ వ్యవస్థను నాశనం చేశారు. మద్య నిషేధం హామీతో అధికారంలోకి వచ్చి.. మద్యం వ్యాపారం మొత్తాన్ని చేతుల్లోకి తీసుకున్నారు. కొత్త పాలసీ పేరుతో వ్యవస్థ మొత్తాన్ని విచ్ఛిన్నం చేశారు. రాష్ట్రంలోని డిస్టిలరీల నుండి మద్యం షాపుల వరకు మొత్తాన్ని హస్తగతం చేసుకున్నారు. ఎన్ ఫోర్సు మెంట్ లేకుండా చేసి మద్యం అక్రమ వ్యాపారాలకు తెరలేపారు. మల్టీ నేషనల్ బ్రాండ్స్ మొత్తాన్ని మార్కెట్ నుంచి దూరం చేసి, తమ సొంత బ్రాండ్లను తీసుకొచ్చి ప్రజల నెత్తిన రుద్దారు అంటూ విరుచుకుపడ్డారు.. ఇక, గత ప్రభుత్వం అమలు చేసిన మద్యం విధానంతో ప్రభుత్వ ఆదాయం.. ప్రజల ఆరోగ్యం రెండూ తీవ్రంగా దెబ్బతిన్నాయని మంత్రి అన్నారు. ఏపీలో నాణ్యమైన మద్యం బ్రాండ్లు అందుబాటులో లేకపోవడంతో పొరుగు రాష్ట్రాల నుండి అక్రమ రవాణా పెరిగింది.. సరిహద్దు రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలు పెరగగా మన రాష్ట్రంలో మద్యం ఆదాయం తీవ్రంగా కోల్పోయాం. నాసిరకం సొంత బ్రాండ్ల కారణంగా లక్షల మంది అనారోగ్యం బారిన పడగా, పలువురు కిడ్నీ, లివర్ సమస్యల బారిన పడ్డారని విమర్శించారు.. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నూతన మద్యం పాలసీ ద్వారా నాసిరకం బ్రాండ్లకు స్వస్తి పలకడం జరిగింది. 6 రాష్ట్రాల్లో్ అమలవుతున్న మద్యం పాలసీని అధ్యయనం చేసి నూతన పాలసీకి శ్రీకారం చుట్టాం.. పాత బ్రాండ్లను తిరిగి పునరుద్ధరించాం. 350కి పైగా బ్రాండ్లు ఏపీలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని వెల్లడించారు.. మద్యం ధరలను కూడా పొరుగు రాష్ట్రాలతో సమానంగా చేయడం వలన అక్రమ రవాణా ఆగింది అన్నారు

కొల్లు రవీంద్ర. గతంలో ఉన్న బెల్టు షాపులపై కూడా చర్యలు తీసుకోవడంతో దాదాపు నిర్మూలించాం.. గత ఐదేళ్లు ఎక్సైజ్ శాఖను విచ్ఛిన్నం చేసి స్ఫోర్స్మెంట్ కూడా సరిగా లేకుండా పోయింది. నవోదయం 2.0 ద్వారా సారా రహిత రాష్ట్రంగా ఏపీని మార్చేలా చర్యలు తీసుకుంటు-న్నాం అని వెల్లడించారు..

# కీలక వడ్డీరేట్లను సవరించిన ఆర్‌బిఐ

(మొదటి పేజి తరువాయి)

ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. రెపో రేటుపై 25 బేసిస్ పాయింట్లు- తగ్గించినట్లు- ఆయన వెల్లడించారు. దీంతో గృహరుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశాలు ఉన్నాయి. రెపోరేటును 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గించినట్లు ఆర్బీఐ గవర్నర్ తెలిపారు. రెపో రేటు- తగ్గించడం వల్ల .. బ్యాంకులపై రుణభారం తగ్గనున్నది. దీని వల్ల బ్యాంకులు కూడా కస్టమర్లకు తక్కువ రేటుకే వడ్డీ ఇచ్చే అవకాశాలు ఉంటాయి. ఫలితంగా రుణాలపై ఈఎంఐలు తగ్గే ఛాన్సు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. రెపో రేటను 6 శాతానికి తగ్గించాలని ద్రవ్య పరపతి విధాన కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు- ఆర్బీఐ గవర్నర్ మల్హోత్రా తెలిపారు. తగ్గింపు నిర్ణయానికి మానిటరీ పాలసీ కమిటీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు ఆర్‌బీఐ గవర్నర్ వెల్లడించారు. ఈ సందర్భంగా స్థిర విధానం నుంచి సర్దుబాటు వైఖరికి మరాలని కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. వడ్డీరేటు తగ్గింపుతో గృహ, వాహన, ఇతర రుణాల వడ్డీరేట్లు తగ్గే అవకాశం ఉంది. ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక అనిశ్చితులు పెట్టుబడులు, వినిమయంపై ప్రతికూల ప్రభావం చూపించ నున్నాయి. ఫలితంగా వృద్ధి రేటు నెమ్మదించొచ్చని కూడా గవర్నర్ అభిప్రాయపడ్డారు. అధిక సుంకాలతో ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడనుంది. తయారీ రంగం పునరుద్ధరిస్తున్న సంకేతాలు కన్పిస్తున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు- 6.5శాతంగా నమోదయ్యే అవకాశాలున్నాయి. తొలి త్రైమాసికంలో 6.5శాతం, రెండో త్రైమాసికంలో 6.7శాతం జీడీపీ నమోదవ్వొచ్చని అంచనా. మూడు, నాలుగు త్రైమాసికాల్లో వృద్ధిరేటు వరుసగా 6.6శాతం, 6.3శాతం ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. ఆహార పదార్థాల ధరలు తగ్గుముఖం పడుతుండటంతో 2025-26 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 4శాతానికి దిగి రావొచ్చని అంచనా. త్రైమాసికాల వారీగా 3.6శాతం, 3.9శాతం, 3.8శాతం, 4.4శాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి. ఏప్రిల్ 4వ తేదీ నాటికి విదేశీ నిల్వలు 676 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వీటితో రాబోయే 11 నెలల వరకు దిగుమతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. ఇకపోతే బంగారం తాకట్టు పెట్టి తీసుకునే రుణాలకు సంబంధించి నిబంధనలు కఠినతరం కానున్నాయి. దీనికి సంబంధించి మార్గదర్శకాలు జారీ చేస్తామని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. దీంతో ముత్తూట్ ఫైనాన్స్, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ వంటి రుణ జారీ సంస్థల షేర్లు భారీగా క్షీణించాయి. బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి రుణాలు తీసుకోవడం ఇటీవల విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో వీటిని అడ్డుకొనేందుకు ఆర్‌బీఐ చర్యలకు సిద్ధమవుతోందని కొన్నిరోజుల క్రితమే వార్తలు వచ్చాయి. దీనిపై ఆర్‌బీఐ తాజాగా స్పందించింది. వివిధ రకాల నియంత్రణ సంస్థలు అనుసరిస్తున్న మార్గదర్శకాలను సమన్వయం చేయడంతో పాటు, సాధ్యమైనంత వరకు రిస్క్ తగ్గించేందుకు త్వరలో సమగ్ర నిబంధనలతో మార్గదర్శకాలు జారీ చేస్తామని పేర్కొంది. ఎంపీసీ సమావేశ వివరాల వెల్లడి సందర్భంగా ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఈ వ్యాఖ్యలు చేశారు. ఆర్‌బీఐ ప్రకటనతో ముత్తూట్ ఫైనాన్స్ షేర్లు ఇంట్రాడేలో 10 శాతం మేర పతనం అయ్యాయి. బీఎస్ఈలో ఆ కంపెనీ షేర్లు రూ.2063కు చేరాయి. ఐఐఎఫ్ఎల్ షేర్లు సైతం 8 శాతం మేర క్షీణించాయి. మణప్పురం షేర్లు 3 శాతం, చోళమండలం షేర్లు 4.7 శాతం మేర పడ్డాయి. ముత్తూట్ ఫైనాన్స్ జారీ చేసే రుణాల్లో 98 శాతం వరకు బంగారం తాకట్టుగా పెట్టుకుని ఇచ్చేవే అధికం కావడంతో ఆ కంపెనీ షేర్లు ఎక్కువగా ప్రభావితం అయ్యాయి. మణప్పురం 50 శాతం, ఐఐఎఫ్ఎల్ 21 శాతం చొప్పున మొత్తం రుణాల్లో వాటాను కలిగిఉన్నాయి. రుణాల జారీ విషయంలో ఆర్థిక సంస్థలేవీ ఒకేతరహా విధానాలు పాటించడం లేదని ఆర్‌బీఐ గుర్తించింది. బంగారం తాకట్టు రుణాల జారీ నుంచి ఆ నగదు వినియోగం, వేలం వరకు ఇలా ప్రతి దానికీ విధివిధానాలను ఖరారు చేసే అవకాశం ఉంది.

# పెట్రోల ధరలతో కేంద్రం ఆర్థిక దోపిడీ

(మొదటి పేజి తరువాయి)

పన్నుల్లో రావాల్సిన న్యాయమైన వాటాను రాష్ట్రాలకు ఇవ్వకుండా దేశ సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలకు మోడీ ప్రభుత్వం పాల్పడు తుందని విమర్శించారు. దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతికి గణనీయంగా సహకరిస్తున్న తెలంగాణ వంటి రాష్ట్రాలు నిధుల కొరతతో అల్లాడుతుంటే అక్రమంగా వసూలు చేస్తున్న సెస్సులతో సమకూరుతున్న ఆదాయంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తుందన్నారు. ఆకాశాన్నంటుతున్న పెట్రో ధరలపై కేంద్ర పెట్రోలియం,సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి బహిరంగ లేఖ రాసిన కేటీఆర్, ఇంధన ధరల్లో ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన దేశాల్లో ఒకటిగా మనదేశం నిలిచిందని విమర్శించారు. భూటాన్, పాకిస్తాన్, ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన శ్రీలంకలో కూడా పెట్రో, డిజిల్, ఎల్‌పిజీ ధరలు భారత్‌లో కంటే చౌకగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఎల్పిజీ సిలిండర్ ధర రూ. 1,100 దాటడం పేద, మధ్యతరగతి ఆడపడుచులకు భరించలేని భారంగా మారిందన్నారు కేటీ-ఆర్. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన ఒక క్రూరమైన జోక్‌గా మారిందన్నారు. ఒకప్పుడు ఉజ్వల యోజన కింద సిలిండర్లు తీసుకున్న మహిళలు, పెరిగిన గ్యాస్ ధరలతో మళ్లీ కట్టెలపైనే వంట చేస్తున్నారని చెప్పారు. గతంలో అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు 100 డాలర్లు దాటినప్పుడు కూడా ఇప్పటితో పోలిస్తే దేశంలో ఇంధన ధరలు తక్కువగా ఉన్నాయని, ఇప్పుడు క్రూడ్ ధరలు తగ్గినప్పటికీ ప్రజలపై భారం పెంచడం దేనికి సంకేతమని కేటీఆర్ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వంలోని మంత్రులతో పాటు బిజెపి నేతలు అంతా గతంలో పెట్రో ధరలు తగ్గించమని ఆందోళన కార్యక్రమాలు చేసిన విషయాన్ని కేటీఆర్ తన లేఖలో ప్రస్తావించారు. కేంద్రం పెంచుతున్న పెట్రోల్ గ్యాస్ ధరల వలన పేద ప్రజల జేబులు ఖాళీ అవుతుండగా ఆయిల్ కంపెనీలకు వేలకోట్ల రూపాయలు చేరుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో ధరలు స్థిరంగా ఉంచి, ఓట్లు- పండగ అయిపోగానే పెంచడం ప్రజల్ని వంచించడమే అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మినిమం గవర్నమెంట్, మాక్సిమం గవర్నన్స్ అన్న కేంద్ర ప్రభుత్వ నినాదం 'మాక్సిమం టాక్సేషన్, మినిమం రిలీఫ్'గా మారిందని విమర్శించారు. మోడీ చెప్పిన 'అచ్ఛే దిన్' అంటే ఈఎంఐలు కట్టలేక, ఇంధన బిల్లుల భారం భరించలేక మిడిల్ క్లాస్ సతమతమవడం, సిలిండర్ తెచ్చుకోవాలా? సరుకులు కొనుక్కోవాలా? అన్న మీమాంసలో పేదలు ఉండిపోవడం, రాష్ట్రాలు తమ స్వయంప్రతిపత్తిని కోల్పోవడమేనా అని కేటీఆర్ పశ్నించారు. దేశంలోని కోట్లాది ప్రజల తరపున రాసిన ఈ లేఖలో, ప్రజల తరపున కొన్ని డిమాండ్లను కేంద్రమంత్రి ముందు కేటీఆర్ ఉంచారు. ఇంధన ధరల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని, కేంద్ర ఎక్సైజ్ సుంకాలను గణనీయంగా తగ్గించి, రాష్ట్రాలకు ఇవ్వని సెస్‌లను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ క్రూడ్ ధరలకు అనుగుణంగా పారదర్శక ధరల విధానం అమలు చేయాలన్నారు. ఇంధన పన్నులు, సెస్ వినియోగం, ఆదాయ వాటా వివరాలతో కూడిన శ్వేతపత్రం విడుదల చేయాలని, ఆర్థిక కేంద్రీకరణ విధానాలను విడనాడి, నిజమైన సహకార ఫెడరలిజాన్ని పునరుద్ధరించాలని సూచించారు. దేశ ప్రజలు పెట్టు-కున్న నమ్మకాన్ని నిలబెట్టు-కోవాల్సిన సమయం కేందప్రభుత్వానికి వచ్చిందన్నారు కేటీ-ఆర్. ఆకట్టుకునే నినాదాల వెనుక దాక్కోవడం మాని, అసలైన పని చేయాలని కేటీ-ఆర్ ఊచించారు.

# ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 09:** నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణం నందు ప్రజా సమస్యల పరిష్కారానికై " ప్రజా దర్బార్ " కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, టిడిపి నంద్యాల అబ్జర్వర్ పోతురాజు రవికుమార్ ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్, పోతురాజు రవికుమార్ మాట్లాడుతూ వ్యక్తిగత, సామాజిక అంశాలపై అర్జీలను ప్రజల నుంచి స్వయంగా స్వీకరించారని. ప్రతి ఒక్కరి సమస్యలను సావధానంగా విని వెంటనే అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేసి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ప్రతి బుధవారం ఒక మండల కేంద్రంలో జరిగే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఆయా మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలిని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని, వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం ఆర్థికంగా దివాళా తీసిందన్నారు.నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు టిడిపి ముఖ్య నాయకులతో, వార్డు ఇన్చార్జిలతో నంద్యాల టీడీపీ అబ్జర్వర్ పోతురాజు రాజకుమార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నంద్యాల టిడిపి అబ్జర్వర్ పోతురాజు రవికుమార్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కేఎస్ఎస్ (కుటుంబ సాధికార సారధులు) తెలుగుదేశం పార్టీలో ప్రతి ఒక్కరూ కేఎస్ఎస్ సభ్యులుగానే ఉండాలన్నారు. క్లస్టర్.. యూనిట్.. బూత్ (క్యూబ్) కమిటీల్లో ఏదో ఒక ధానికి కన్వీనర్ గా ఉండాలని తెలిపారు. ఉదాహరణకు "నేను నా నియోజకవర్గంలో ఒక కేఎస్ఎస్ సభ్యుడిగా ఉండి పార్టీకి మెజార్టీ సాధిస్తేనే ఎన్నికల్లో పోటీకి అర్హుడను తెలిపారు. పురుషులతో పాటు మహిళలు సమానంగా నాయకత్వం పెరగాలని చంద్రబాబు నాయుడు సూచించినట్టు తెలిపారు. కేఎస్ఎస్ లుగా వారికి కేటాయించిన 60 మంది బాగోగులను కేఎస్ఎస్ సభ్యులు పట్టించుకోవాలన్నారు.

## జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి
### -మంత్రి ఎన్ఎండి ఫరూక్.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ ఏప్రిల్ 09:** గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ , యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో ఏప్రిల్ 10 తేదీ స్థానిక బొమ్మల సత్రం గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నందు జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్ ను డిస్టిక్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి , ఎంఇ గుర్రప్ప , కోఆర్డినేటర్ బాల వీరభద్రారెడ్డి తో కలిసి మంత్రి ఎన్ఎండి ఫరూక్ పోస్టర్లను రిలీజ్ చేశారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ మరియు చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 14 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొనబోతున్నాయని . దాదాపు 600 పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు . నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ప్రతి నెల జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. 20 లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాలలో ఇవ్వాలనేదే తెలుగుదేశం పార్టీ ఆశయమన్నారు. ఈ ఆశయానికి అనుగుణంగా మంత్రివర్యులు నారా లోకేష్ సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు. అలాగే నాకు తెలిసిన హైదరాబాద్ కంపెనీస్ కూడా నంద్యాలకు తీసుకుని వచ్చి జాబ్ మేళా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ప్రజా దర్బార్ నిర్వహించిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా





**ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు ఏప్రిల్ 09:** బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ఆవరణం నందు ప్రజా సమస్యల పరిష్కారానికై " ప్రజా దర్బార్ " కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి వినతులు శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి స్వీకరించారు.వ్యక్తిగత, సామాజిక అంశాలపై అర్జీలను శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి ప్రజల నుంచి స్వయంగా స్వీకరించారు. ప్రతి ఒక్కరి సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే నిర్ణీత గడువులోగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రతి బుధవారం ఒక మండల కేంద్రంలో జరిగే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఆయా మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలిని విజ్ఞప్తి.ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతాము, వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం ఆర్థికంగా దివాళా తీసింది.నమ్మకంతో సీఎం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఎన్డీయే కూటమికి ప్రజలు అవకాశం కల్పించారు. మీ నమ్మకాన్ని వమ్ముచెయ్యం.బండి ఆత్మకూరు మండలానికి గత వైసీపీ పాలనలో శిల్పా చక్రపాణి రెడ్డి చేసింది శూన్యం. ఎక్కడ లేని హామీలన్నీ ఇచ్చి ప్రజలను మోసం చేశారు.ప్రతి ఏటా రెండు కార్లకు సాగునీరు అందిస్తాం.. ఇప్పటికే రూ 20 కోట్లతో గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించాం.రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీయే ప్రభుత్వం పని చేస్తుంది.

## పేద ముస్లిం మహిళల వివాహానికి ఆర్థిక సహాయం తాటికొండ బుగ్గ రాముడు




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 09:** నంద్యాల నంద్యాల పట్టణ శివారులోని 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు రాష్ట్ర న్యాయ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండి.ఫరూక్,నంద్యాల జిల్లా ప్రదాన కార్యదర్శి ఎన్ ఎండి.ఫిరోజ్, రాష్ట్ర యువ నాయకుడు ఎన్ ఎండి.ఫయాజ్ ఆదేశాలతో పేద ముస్లిం మహిళా వివాహానికి వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు ఆధ్వర్యంలో దాదాపు రెండు వివాహాలకు ఒక్కో వివాహానికి 5000 చొప్పున రెండు వివాహాలకు దాదాపు 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు అంతే కాక వార్డు నందు ఎవ్వరి వివాహం జరిగిన కుల మతాలకు అతీతంగా 5000 ఆర్థిక సహాయం ఎవరు మరణించిన 3000 ఆర్థిక సహాయం దాదాపు రెండు సంవత్సరాల నుంచి అందజేస్తున్న అని వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు తెలియజేసారు.

## నామమాత్రంగా ముగిసిన మండల సర్వసభ్య సమావేశం.




**ఆంధ్ర ప్రగతి మహానంది ఏప్రిల్ 09:** మహానంది మండల సర్వసభ్య సమావేశం బుధవారం మండల అధ్యక్షురాలు బుడ్డా రెడ్డి యశస్విని అధ్యక్షతన ఎంపీడీవో దౌలత్ తూతూ మంత్రంగా ముగింపు చేశారు. మంగళవారం జరగాల్సిన సర్వసభ్య సమావేశం ఎంపీటీసీ సభ్యులు హాజరు కాకపోవడంతో బుధవారానికి వాయిదా పడింది. బుధవారం నాడు కూడా మధ్యాహ్న భోజన విరామ సమయంలో సభ్యులు ఒకరిద్దరు చివరి నిమిషంలో హాజరు కావడంతో నామమాత్రంగా ఇద్దరు ముగ్గురు అధికారులతో పాటు అధ్యక్షురాలు కొద్దిసేపు మాట్లాడి అనంతరం సమావేశాన్ని ముగింప చేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న సమస్యలపై పూర్తిస్థాయిలో చర్చ జరగలేదని ఆరోపణలతో పాటు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అకాల వర్షాలు, పెనుగాలుల వల్ల, ప్రకృతి వైపరీతల వల్ల ఖరీఫ్ మరియు రబీ సీజన్లో దెబ్బతిన్న పంటలు రైతుల వివరాలు ప్రభుత్వం నుండి వారికి అందాల్సిన సహాయ సహకారాలు ఇతర అంశాలపై చర్చకు రాకపోవడం ఏమిటని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు.

## లక్షలు విలువచేసే మంచినీటి పైపులు కాల్వ పాలు



- -8 ఏళ్లుగా కాల్వ కె పరిమితమైన పైపులు.
- -3 లక్షలు విలువచేసే పైపులు వృదా గా పడేశారు.
- -వాటర్ వర్క్స్ అధికారులు, పిట్టర్ల నిర్లక్షం.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 9:** నంద్యాల మున్సిపాలిటీలో వాటర్ వర్క్స్ అధికారులు,పిట్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రజలు పన్నులు చెల్లిస్తున్న వాటితో పరికరాలు కొనుగోలు చేసి ఉపయోగించకుండా లక్షలు విలువచేసే మంచినీటి పైపులు వృథాగా పడేశారు.3 లక్షలు విలువచేసే మంచినీటి పైపులు గత 8 ఏళ్లుగా కాల్వలోనే పడివున్నాయని ఆ ప్రాంత ప్రజలు పేర్కొంటున్నారు. సచివాలయం సిబ్బంది ఏమిచేస్తున్నారో అర్థం కాని పరిస్థితి.వివరాల్లోకి వెళితే స్టేట్ బ్యాంక్ కాలనీ పీజీ కళాశాల సమీపంలో గత 8 ఏళ్లుగా మంచినీటి పైపులు కాల్వలో పడివున్నాయి.అప్పట్లో కొన్ని ప్రాంతాల్లో పైపు లు వేయడానికి మున్సిపల్ అధికారులు అక్కడక్కడా పైపులను పెట్టారు.కొన్ని ప్రాంతాల్లో పగిలిపోయిన వాటిని తొలగించి కొత్త పైపులు వేశారు.ఈ నేపథ్యంలోనే స్టేట్ బ్యాంక్ కాలనీలో వివిధ ప్రాంతాల్లో పైపు లు మార్చారు.పీజీ కళాశాల సమీపంలో మిగిలిన మంచినీటి పైపులు మున్సిపల్ కార్యాలయం కు తరలించకుండా అక్కడే ఉన్న కాల్వలో దర్శనం ఇస్తున్నాయి.నెల కాదు రెండు నెలలు కాదు ఏకంగా 8 ఏళ్లుగా ఇక్కడ ఉండడాన్ని చూస్తున్నామని ఆ ప్రాంత ప్రజలు పేర్కొంటున్నారు.గతంలో వాటర్ వర్క్స్ అధికారులకు,పిట్టర్లకు చెప్పినా మీవి కాదుకదా అని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని పేర్కొన్నారు.ఆ తర్వాత సచివాలయంలో చెప్పాలని వెళ్ళినా అక్కడ ఎవరూ ఉండరని,ఉన్నా ఊ అనే సమాధానం తప్పా పట్టించుకోరని పేర్కొన్నారు.పేరుకే సచివాలయాలు సమస్య ఏమి చెప్పినా స్పందించేవారు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు ఇప్పటికైనా వాటిని కలవనుంచి పైకి తీసి అవసరమైన చోట వాడుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఆదాయ మార్గాలు అన్వేషించండి..!

- పన్నుల వసూళ్లు పెరిగేలా చూడండి
- ఎఐ సాయంతో ఎగవేతదాదరులను గుర్తించండి
- అధికారులకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం



**అమరావతి,**,ఏప్రిల్ 09 ఆంధ్ర ప్రగతి : రాష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా సొంతంగా ఆదాయ మార్గాలు పెంచుకోవలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.. పన్నుల వసూళ్లు పెరిగేలా ఆదాయార్జన శాఖలన్నీ పనిచేయాలని అధికారులను ఆదేశించారు. మరిన్ని ఆదాయ మార్గాలను వెతకడంతో పాటు, ఎక్కడ ఆదాయం తక్కువుగా నమోదవుతుందో దానికి గల కారణాలను వెతికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. పన్నుల చెల్లింపుల దగ్గర నుంచి రశీదులు, నోటీసులు జారీ ప్రక్రియ అంతా ఆన్లైన్లో జరగాలని చెప్పారు. సచివాలయంలో ఆదాయార్జన శాఖల అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ శాఖ ఇచ్చిన ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల ద్వారా రాష్ట్రంలో వెయ్యి మందికి పైగా బిల్డర్లు అసలు రిజిస్టర్ కాలేదని ఏఐ గుర్తించింది. అయితే, తప్పనిసరిగా జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికే ప్రభుత్వం ఎటువంటి ఆమోదాలైనా తెలపాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.. పన్ను ఎగవేతదారులను పసిగట్టేందుకు ఏఐని వినియోగించుకోవాలని ఆదేశించారు.. అన్ని ఆదాయార్జన శాఖల్లోనూ ఇదే తరహా ప్రక్రియ అమలు చేసి పకడ్బందీగా పన్ను వసూళ్లు చేయాలన్నారు. -టె-క్నాలజీని వినియోగించుకోవడం ద్వారా వ్యాపారులకు పన్ను చెల్లింపులు, అనుమతులు వంటివి సులభతరం అవుతున్నాయనే విషయాన్ని వారికి తెలియజేయాలన్నారు. గత ప్రభుత్వంలా వ్యాపారులను వేధించడం కూటమి ప్రభుత్వ విధానం కాదని.. వారితో సమన్వయం చేసుకుంటూ నిబంధనల ప్రకారం రావాల్సిన పన్నులన్నీ చెల్లించేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. పన్నుచెల్లింపుదారులు, జీఎస్టీ పోర్టల్, ఏపీ రాష్ట్ర డేటా సెంటర్, ఏపీసీటీ-డీ.. ఇలా మొత్తం శాఖల సమాచారాన్ని ఏఐతో అనుసంధానించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పన్ను చెల్లింపుదారులకు నోటీసుల జారీకి, గ్రీవెన్స్లు స్వీకరించడానికి ఏఐని వినియోగించి ప్రభుత్వ యంత్రాంగంలో మరింత వేగం పెంచవచ్చని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న రాష్ట్ర సొంత ఆదాయ లక్ష్యం రూ.1,37,412 కోట్లను 100 శాతం ఆర్జించేలా అన్ని శాఖలు కృషి చేయాలని చెప్పారు సీఎం చంద్రబాబు.. రాష్ట్ర సొంత ఆదాయంలో 2.2 శాతం వృద్ధి కనిపించింది అన్నారు సీఎం.. 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 2024-25కి గాను రాష్ట్రానికి సొంతంగా ఆదాయంలో 2.2శాతం వృద్ధి నమోదైందని.. రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో వచ్చే ఆదాయంలో వృద్ధి 4.1 శాతం పెరగ్గా, పన్నేతర ఆదాయం మాత్రం ఆశించిన స్థాయిలో లేదన్నారు.. జీఎస్టీలో 4.9శాతం వృద్ధి, ప్రొఫెషనల్ ట్యాక్స్లో 15.2శాతం వృద్ధి, ఎక్సైజ్ ఆదాయంలో 24.3 శాతం వృద్ధి నమోదైందన్నారు. కొత్త పాలసీ ప్రకటించిన దగ్గర నుంచి ఆదాయాన్ని పరిశీలిస్తే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం గతం కన్నా మెరుగుపడింది.. అక్టోబర్ 2024 నుంచి మార్చి 2025 వరకు రూ. 4,330 కోట్ల ఆదాయం రాగా, దాదాపు 33 శాతం ఆదాయం పెరిగింది. అలాగే, మున్సిపల్ శాఖలో 2023-24 కంటే 2024-25లో రూ.500 కోట్లకు పైగా ఆదాయం అదనంగా వచ్చింది. పన్నులకు సంబంధించి ఇంకా సుమారు రూ.2,500 కోట్ల బకాయిలు ఉన్నాయి. వీటిలో అత్యధికంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆస్తులకు సంబంధించిన పన్నులు, అలాగే, ఖాళీ స్థలాల పన్నులు అధికంగా వసూలు కావాల్సి ఉన్నాయి. మార్చి నెలలో ప్రకటించిన 50 శాతం వడ్డీ రాయితీ ప్రకటించడంతో కేవలం 6 రోజుల్లోనే మొత్తం ఆస్తిపన్నులు రూ.240 కోట్లు-వసూలయ్యాయని అధికారులు తెలిపారు...

# మలికిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి...

# ప్రజా సేవలోనే ఆనందం..!



## పదవి...ధన దాహం కంటే ..ప్రజల దాహం తీర్చడం లోనే ఆనందం.

-పదవులు ఉంటేనే కొందరికి ప్రజలు గుర్తుకొస్తారు.

-పదవులు లేకపోతే మొఖం చాటేస్తున్న నాయకులు.

-20 ఏళ్లుగా ప్రజలకు ఉచిత మినరల్ వాటర్ పంపిణీ.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 09:** దేశవ్యాప్తంగా కొందరు రాజకీయ నాయకులకు పదవులు ఉంటేనే ప్రజలు గుర్తుకు వస్తారు.ప్రజలు పలుసార్లు నేతలకు ఉన్నత పదవులు అందించినా ఒక్కసారి పదవి దక్కకపోతే ఆ నాయకులు ముఖం చాటేస్తున్నారు.నాయకుల కోసం కొందరు సర్వం కోల్పోయి వీధిన పడుతున్నా వారి బాగోగులు పట్టించుకోకుండా నగరాలకు పరిమితమవుతూ ఉనికిని కాపాడుకోవడానికి అడపా దడపా వస్తుంటారు.ప్రజలు ఓటుకు,నోటుకు అలవాటుపడడంతో ఎన్నికలు వచ్చే సమయంలో వస్తే సరిపోతుందని భావించడం పరిపాటిగా మారిపోయింది.వ్యవసాయ కుటుంబంలో జన్మించి అంచలంచెలుగా వివిధ వ్యాపారాల్లో రాణిస్తూ కోట్లాది రూపాయలు నష్టపోయినా పదవులు వచ్చినా రాకపోయినా ప్రజా సేవే ముఖ్యమని గత 20 ఏళ్లుగా ప్రజా సేవ చేస్తున్న ఒకే ఒక్క మహారాజు మలికిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.వేసవి కాలంలో గత 20 ఏళ్లుగా కూల్ మినరల్ వాటర్ ను ఉచితంగా పంపిణీచేస్తూ పేద ప్రజల హృదయాల్లో మనసున్న మహారాజుగా నిలిచిపోయారు.దివంగత పార్లమెంట్ సభ్యులు పేదల పెన్నిధి,దాన కర్ణుడు,పేద ల కడుపు నింపిన ఎస్.పి.రెడ్డి మేనల్లుడు మల్లికి రెడ్డి రాజగోపాల్ రెడ్డి సేవకు ఆయనకు వారసుడుగా పేరు తెచ్చుకున్నారు. పేదల కడుపు నింపడానికి ఒక్క రూపాయికే రొట్టె,పప్పు అందించి ఆయన ఫ్యాక్టరీల్లో పనిచేసేవారికి ఉచితంగా భోజనం పెట్టి మనసున్న మహారాజుగా పేరు సంపాదించారు.వేనమామ ఆశయాలు వట్టపట్టడంతో సేవతో పాటు రాజకీయంలో అడుగుపెట్టాడు.గతంలో మేనమామ కు తోడుగా ఉండేవారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మృతి చెందడంతో ఆయన కుమారుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైసిపి పార్టీని ఏర్పాటుచేశారు.వైఎస్సార్ హయంలో ఉన్నత పదవులు పొందిన నేతలు వైఎస్ జగన్మోహన్ పార్టీలో చేరకపోవడంతో నంద్యాలలో వైసిపి పార్టీని భుజానికి వేసుకున్నారు.నటి నుంచి నేటి వరకు రాజకీయంలో ఆటు ఓట్లు ఎదుర్కొని ఎన్నో కోట్ల డబ్బులు ఖర్చు చేశారు.కోట్లు ఖర్చుచేసిన మల్లికి రెడ్డి కుటుంబానికి పదవులు రాకుండా కొందరు అడ్డుపడుతునే ఉన్నారు.దేవుడు చూస్తూ ఊరుకోరు కదా అడ్డుపడినవారికి పశువులు లేకుండాపోయాయి. పదవులు రాలేదని ఏ నాడు కాసింత బాధ పడకుండా ప్రజల మధ్యనే ఉంటూ పదవి ధన దాహం కంటే ప్రజల దాహం తీర్చడంలో ఉన్న ఆనందం మరొకటి లేదని ప్రజల దాహార్తి తీరుస్తున్నారు.ఈ నేపథ్యంలోనే వేసవి నీ దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ ఆసుపత్రి,నూనె పల్లె,బొమ్మల సత్రం,పొగాకు కంపెనీ,ఆర్టీసీ బస్ స్టాండ్,ఎన్టీఆర్ కాంప్లెక్ వద్ద బాటసారులు,గ్రామీణ ప్రాంత ప్రజలను దృష్టిలో పెట్టుకొని చల్లని మినరల్ వాటర్ చలి వేంద్రాలు





ప్రారంభించారు.మండుటెండలో చల్లని మంచినీళ్ళు త్రాగిన ప్రజల దీవెనలు కొన్ని కోట్లు పెట్టినా రావు అన్నది నగ్నసత్యం.నంద్యాల ప్రజలు మాత్రం సేవచేస్తున్న నేతలను మరిచి,ఇతర జిల్లాల నుంచి వచ్చిన వారికి పదవులు ఇస్తుండడం విశేషం.ప్రజా సేవా,ప్రజల దాహార్తి తీరుస్తున్న మలికి రెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ఆ దేవుడు కరుణిస్తారని ఆశిద్దాం.

# జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలో గ్రామసభలు ఏర్పాటు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ ఏప్రిల్ 09:** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు పాములపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని తుమ్మలూరు గ్రామంలో ,జూపాడుబంగ్లా పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామంలో,మిడుతూరు గ్రామం నందు గడివేముల పోలీస్ స్టేషన్ పరిధిలో మంచాలకట్ట కొర్రపోలురు మొదలగు గ్రామాలలో ఆయా సంబంధిత పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో పోలీస్ అధికారులు మాట్లాడుతూ గ్రామంలో అందరూ ఐకమత్యంతో జీవించాలని,ఎలాంటి అల్లర్లు గొడవలకు వెళ్లకుండా సోదరభావంతో ప్రశాంతంగా జీవించాలని ,ఏదైనా సమస్య ఉంటే ముందుగా పోలీస్ అధికారులకు తెలియజేయాలని శాంతిభద్రతలకు భంగం వాటిల్లే విధంగా ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని ప్రజలకు తెలియజేశారు.ఏదైనా అనుకోని సంఘటన జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించిన పోలీసులు తక్షణమే రక్షణ కల్పిస్తామన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు సహకరించి పోలీస్ వారి సూచనలు పాటించాలని, రోడ్డు భద్రతా నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరాలని తెలియజేశారు. సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పిస్తూ ఎట్టి పరిస్థితులలోనూ వ్యక్తిగత సమాచారం ఎవరితోనో పంచుకోరాదని తెలియజేశారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి తక్షణ సహాయం పొందవచ్చునని తెలియజేశారు.

# కేంద్రం వడ్డించిన గ్యాస్ ధరను డీజిల్ పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలి.

### పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి.రఫీ



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 09:** ఆంధ్రప్రదేశ్ పై కేంద్రం వడ్డించిన గ్యాస్ భారం 720 కోట్లు. ఈరోజు నుంచి కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన వచ్చిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు ఆంధ్రప్రదేశ్ ప్రజలపై మరింత భారాలను పెంచే విధంగా ఉందని పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి.రఫీఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి.రఫీ మాట్లాడుతూ ఒక పక్క నిత్యావసర వస్తువుల అధిక ధరలతో ఇబ్బంది పడుతున్న గ్రామీణ పేదలతో పాటు మధ్యతరగతి ప్రజలు తరపున కూటమి ప్రభుత్వం కేంద్ర కేంద్రంపై ఒత్తిడి తెచ్చి గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను అరికట్టాలని డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్ లీటర్కు రెండు రూపాయలు చొప్పునపెంచిన కేంద్రం తాత్కాలికంగా ఆయిల్ కంపెనీలు భరించాలని చెప్పిన భవిష్యత్తులో పెట్రోల్ డీజిల్ ధరలు పెరగనున్నాయని విమర్శించారు. అమెరికా భారత్ ప్రభుత్వంపై విధించిన సుంఖాలు 26% టారిఫ్ అనుగుణంగా ప్రజలపై తక్షణం ధరలు పెంచాలనుకోవడం దుర్మార్గమన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 1.5 కోట్ల ఎల్పీజీ వినియోగదారులు ఉన్నారని రాష్ట్రవ్యాప్తంగా నెలకు 60 కోట్లు చొప్పున సంవత్సరానికి 720 కోట్లు వరకు భారాలు పడతాయని ఈ సందర్భంగా వివరించారు. కేంద్రం ధరలు పెంచుతుంటే రాష్ట్ర%శీ% మౌనంగా ఉండటం శ్రేయస్కరం కాదని తక్షణం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని కేంద్రాన్ని డిమాండ్ చేయాలని ,సూపర్ సిక్స్ పథకం లో ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు ఉచిత బస్సులు ఏర్పాటుచెయ్యాలని, కోరారు.

# 60 ఏళ్ల చారిత్రక ఆంధ్రభూమిని పునఃప్రారంభించాలి

### -సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు వినతి




**ఆంధ్ర ప్రగతి విశాఖపట్టణం, ఏప్రిల్ 09:** 1960లో ప్రారంభమై, తెలుగు రాష్ట్రాల్లో గ్రామ స్థాయి నుంచి వేలాది మంది యువతకు ఉపాధి కల్పిస్తూ, ఉత్తమ జర్నలిస్టుగా తీర్చిదిద్దిన తమ అభిమాన దినపత్రిక 'ఆంధ్రభూమి' పునఃప్రారంభం కావాలని పాఠకులు కోరుతున్నారు. ఏ రాజకీయ పార్టీకీ కొమ్ముకాయకుండా నిష్పాక్షికంగా వార్తలు, వ్యాసాలు, సంపాదకీయాలు రాస్తూ ప్రజాదరణ పొందిన ఆంధ్రభూమి అనేకానేక కారణాల వల్ల కరోనా కష్టకాలంలో మూతబడటాన్ని పాఠకులు నేటికీ జీర్ణించుకోలేక పోతున్నారని పత్రికలో 32 ఏళ్ల పాటు గుంటూరు, విశాఖపట్టణం, విజయవాడ బ్యూరో చీఫ్ గా పనిచేసిన నిమ్మరాజు చలపతిరావు పేర్కొన్నారు.విశాఖపట్టణం బీచ్ రోడ్ లోని ఆంధ్రభూమి సహ పత్రికా సంస్థ డెక్కన్ క్రానికల్ కార్యాలయంలో తనకు సన్నిహితుడైన రీజినల్ మేనేజర్, సంస్థ ఆంధ్రప్రదేశ్ హెడ్ సివిఎన్ సుధాకర బాబును మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా ఈ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆంధ్రభూమిలో పనిచేసిన పర్మినెంట్ ఉద్యోగులందరి వేతన బకాయిలు, గ్రాట్యుటీని పూర్తిగా చెల్లించారని, అయితే అతి కొద్దిమందికి తుదివిడత చెల్లింపులు జరగాల్సి వుందని చలపతిరావు గుర్తుచేశారు. ఆంధ్రభూమిని పునఃప్రారంభించాలని దీర్ఘకాలంగా కొనసాగుతున్న పాఠకులు కోరుకుంటున్న విషయాన్ని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లాలని ఆయనను కోరారు. ఆంధ్రభూమి పునఃప్రారంభానికి, అలాగే ఎన్నో వ్యయప్రయాసలు ఎదుర్కొంటూ ప్రచురితమవుతున్న పత్రికలన్నిటికీ వాణిజ్య ప్రకటనల రూపేణా తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు సహాయ సహకారాలు అందించాలని నిమ్మరాజు విజ్ఞప్తి చేశారు. ఇందుకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన వివరించారు.

# రాత్రి పెట్రోలింగ్, గస్తీ ని పటిష్టం చేసిన..జిల్లాఎస్పీ.

## -పట్టణ శివారు ప్రాంతాలకు విజిబుల్ పోలిసింగ్ మరియు గస్తీ నిర్వహణకు ఆదేశాలు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ ఏప్రిల్ 09:** జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ పై ప్రత్యేక దృష్టి నేర నివారణే లక్ష్యంగా అందరు పనిచెయ్యలి. అత్యవసరమైతే తప్ప రాత్రి వేళల్లో అనవసరంగా రోడ్ల పై తిరగకూడదని యువతను హెచ్చరిస్తున్న నంద్యాల పోలీసులు.సబ్ డివిజన్ లలో సంబందిత పోలీసు అదికారులతో పాటు జిల్లా మొత్తానికి ఒక డిఎస్పీ స్థాయి అధికారులు రాత్రి గస్తీ ని పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నైట్ బీట్ లలో తిరిగే పోలీసు అదికారులకు మరియు సిబ్బందికి కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. రాత్రి వేళలో అనవసరంగా తిరిగే వారిపై దృషి ఉంచాలని,బీట్ లలో సిబ్బంది వారి స్టేషన్ పరిదిలోని నేరచరిత్ర గలవారిపై,అనుమానితులపై నిఘా ఉంచాలని, నైట్ బీట్ సిబ్బంది ప్రతి ఒక్కరు తప్పనిసరిగా లాఠీని కల్గిఉండాలని తెలియజేశారు.అనుమానితుల వేలిముద్రలు తీసుకోవాలని, ప్రజల కోసం నంద్యాల పోలీసులు ఉన్నారనే భద్రత భావాన్ని ప్రజల్లో పెంపోదించేందుకు కృషి చెయ్యాలి. రాత్రి పూట దొంగతనాలు, అల్లర్లు ,గొడవలు జరగకుండా, కారణం లేకుండా రాత్రి వేళ తిరిగే ఆకతాయిల పై, మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పై చర్యలు తీసుకోవని,రాత్రి వేళల్లో తిరిగే అనుమానస్పద వ్యక్తులను విచారిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చెయ్యాలని, పోలీసు అదికారులు స్టేషన్ పరిదిలోని నేరచరిత్రగలవారిపై,అనుమానితుల వివరాలు వారి అడ్రస్ ఫోన్ నంబర్స్ తో సహ బీట్ బుక్ లలో పొందుపరచాలని తెలయజేశారు.అర్ధరాత్రి తర్వాత జిల్లా సరిహద్దుల నుండి జిల్లాలోకి ప్రవేశించే హెవీ వెహికల్ డ్రైవర్లకు తరచూ 'స్టాప్ అండ్ వాష్ ' కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహిస్తున్నారు. ( వాహనాలు ఆపి డ్రైవర్లు నీటితో ముఖం కడుక్కునేలా చేస్తారు).తగిన విశ్రాంతి లేకుండా డ్రైవర్లు వాహనాలు నడుపుతుండడంతో నిద్రమత్తులో అధిక ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని స్టాప్ అండ్ వాష్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. జిల్లాలోని రద్దీ , ప్రధాన మైన , ముఖ్యమైన, సమస్యాత్మక మైన ప్రాంతాలలో పోలీసు అధికారులు నేర నివారణే లక్ష్యంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసి గట్టి నిఘా ను ఏర్పాటు చేస్తున్నారు.

# తిరుపతి-పాకాల-కాట్పాడి డబ్లింగ్ పనులు

### కేంద్ర కేబినేట్ ఆమోదం: అశ్వినీ వైష్ణవ్

న్యూఢిల్లీ,ఏప్రిల్ 09 ఆంధ్ర ప్రగతి : తిరుపతి-పాకాల-కాట్పాడి మధ్య 104 కిలోమీటర్ల మేర డబ్లింగ్ పనులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఏపిలో పలు రైలు మార్గాల ఆధునీకరణకు ఆమోదం లభించిందన్నారు. రూ.1,332 కోట్లతో తిరుపతి-పాకాల-కాట్పాడి డబ్లింగ్ పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను కేంద్ర మంత్రి వివరించారు. తిరుపతి-పాకాల-కాట్పాడి డబ్లింగ్ పనులతో పర్యాటకంగా ఎంతో అభివృద్ధి జరిగేందుకు ఆస్కారం ఉంటు-ంది. లక్షల సంఖ్యలో పర్యాటకులు వస్తారు. తిరుపతి, శ్రీకాళహస్తి, చంద్రగిరి కోట తిరుపతి-పాకాల-కాట్పాడి డబ్లింగ్ ప్రాంతంలోనే ఉన్నాయి. తిరుపతి-వెల్లూరు మార్గం వైద్య, విద్య పరంగా ఎంతో కీలకం. తిరుపతి-పాకాల-కాట్పాడి డబ్లింగ్ పనులతో 400 గ్రామాల్లోని 14 లక్షల మంది జనాభాకు లబ్ధి చేకూరుతుంది. 35 లక్షల పనిదినాలు కల్పించేందుకు అవకాశం ఉంటు-ంది. ఏడాదికి 4 మిలియన్ టన్నుల సరకు రవాణాకు అవకాశం ఉంటు-ంది' అని కేంద్ర మంత్రి వెల్లడించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
గురువారం 10 ఏప్రిల్ 2025

# పోర్ట్ హాస్పిటల్ ప్రైవేటీకరణ ఆపాలి

## డాక్ ఎంప్లాయిస్ యూనియన్ ధర్నా




విశాఖపట్టణం,ఏప్రిల్ 09 ఆంధ్ర ప్రగతి : విశాఖపట్నం పోర్టు హాస్పటల్ ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం యునైటెడ్ ఫోర్త్ అండ్ డాక్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పోర్టు చైర్మన్ ఆఫీస్ వద్ద మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ విశాఖపట్నం పోర్టు ప్రైవేటీకరణ ఆపాలని, రీటెండర్ తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పోర్టు యాజమాన్యం సొంత నిధులతోనే హాస్పటల్ ను అభివృద్ధి చేయాలన్నారు. మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. అవసరమైన నిపుణులైన డాక్టర్లు సిబ్బందిని ఏర్పాటు చేయాలని, అధునాతన వైద్య పరికరాలను సమకూర్చాలని డిమాండ్ చేశారు. పోర్టు స్టేడియంలో విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ లో బాలుడు చనిపోయిన సంఘటన, యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడమేనని ఆరోపించారు. కనీస భద్రతా ప్రమాణాలు పాటించలేదన్నారు. ప్రభుత్వ ఆస్తులపై అజమాయిషీ ని ప్రైవేట్ వారికి అప్పగిస్తే, ఇదేవిధంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారని ఆయన గుర్తు చేశారు.కనుక పోర్ట్ ఆస్తులను ప్రైవేటు– వారికి ఇవ్వరాదన్నారు. రీటెండర్ పక్రియ వెనక్కి తీసుకోని ఎడల ఈనెల 21న మరోసారి పోర్ట్ ఎఓబి వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కె. సత్యనారాయణ, కార్యదర్శి బి.జగన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వి. రామలింగేశ్వరరావు, విడి ఎల్ బి అండ్ డాక్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జె.సత్యనారాయణ బి.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ బాటలో..నోరు పారేసుకున్న కారుమూరు

## అడ్డంగా నరికేస్తామంటూ హెచ్చరికలు - మాజీమంత్రి తీరుపై మండిపడ్డ టిడిపి నేతలు



ఏలూరు,,ఏప్రిల్ 09 ఆంధ్ర ప్రగతి :
వైకాపా అధినేత జగన్ పోలీసుల బట్టలూడదీస్తానిన హెచ్చరిస్తే..గతంలో ఆయన మంత్రివర్గంలో మంత్రి అయిన ఓ మంత్రి మరో అడుగు ముందుకు వేశారు. అవతలి వారిని, ఇవతలి వారిని లాక్కచ్చి కొడతానంటూ మాజీమంత్రికారుమూరి నాగేశ్వర రావు హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులపై వైసీపీ నేత, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఇలా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మీ ఇంటికి ఎంత దూరమో.. మా ఇంటికి కూడా అంతే దూరం' అంటూ బెదిరింపు దోరణిలో మాట్లాడారు. తాము అధికారంలోకి వచ్చాక గుంటూరుకు ఇటు వైపువాళ్లను లాక్కొచ్చి కొడతామని.. అటు వైపువాళ్లను నరికి పారేస్తాంటూ కారుమూరి పరుస పదజాలంతో మాట్లాడారు. ఏలూరులో జరిగిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కారుమూరి ఈ వ్యాఖ్యలు చేశారు. 'మన ప్రభుత్వమే వస్తుందని.. 'గుంటూరు అవతలవారిని నరికేస్తాం... ఇవతలవారిని ఇంటి నుంచి లాక్కొచ్చి కొడతాం' అని వ్యాఖ్యలు చేశారు. నేను పెద్దిరెడ్డి దగ్గరకు వెళ్లాను. కూటమి ప్రభుత్వం ఏం చేసినా కూడా దాన్ని దాటి ప్రజలు మనకు ఓటేస్తారని చెప్పాను. తెలుగుదేశం నాయకులు సైతం మాపై కక్ష పెట్టుకోవద్దు అని అంటున్నారు. అది మాత్రం జరగదు. గుంటూరు ఇవతల వాళ్లను ఇంట్లో నుంచి లాగి కొడతారు. గుంటూరు అవతలి నుంచి నరికిపారేస్తారు. మనింటికి వాళ్ల ఇల్లు ఎంత దూరమో వాళ్లింటికి మనిల్లు అంతే దూరం' అంటూ మరోసారి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. కారుమూరి చేసిన వ్యాఖ్యల వీడియోను టీడీపీ అధికారిక సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేశారు. జగన్ అహంకారానికి ప్రజలు బుద్ధి చెప్పినా, వైసీపీ నేతల్లో అధికార మదం ఇంకా దిగలేదని.. వారి నేర ప్రవృతికి ఇదే నిదర్శనమని అన్నారు. గతంలో ఆయన మంత్రిగా ఉన్న సమయంలో రైతుల్ని ఎర్రిపప్పలు అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇది సోషల్ మీడియాలో వైరల్ కావడంతో స్పందించిన కారుమూరి ఎర్రిపప్ప అంటే బుజ్జికన్నా అని అర్థంగా చెప్పారు. దాంతో అందరూ ఆయనను ఎర్రిపప్పా అని సోషల్ మీడియాలో ట్రోల్ చేశారు. కాగా కారుమూరి నాగేశ్వరరావు చేసిన హెచ్చరికలపై టీడీపీ నేతలు మండి పడుతున్నారు. బహిరంగంగా చంపుతామని హెచ్చరిస్తున్న ఆయనపై కేసులు పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. వైసీపీ నేతలను రెచ్చగొట్టి.. హింస జరిగేలా చేసి..రాష్ట్రంలో పరిస్థితులు దిగజార్చేలా చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్న అనుమానాలు ఉన్నాయని టీడీపీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కొబ్బరి రైతులకు ప్రభుత్వం శుభవార్త

## 1330 రైతులకు 2.3 కోట్ల రూపాయలు జమ



అమరావతి,,ఏప్రిల్ 09 ఆంధ్ర ప్రగతి :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొబ్బరి రైతులకు శుభవార్త చెప్పింది. వారి ఖాతాల్లోకి డబ్బులు జమ చేసినట్లు తెలిపింది. కొబ్బరి రైతుల కోసం ఏర్పాటు చేసిన పథకం కింద వారికి సాయం అందించింది. ప్రస్తుతం ఏపీలోని కోనసీమ ప్రాంతంలో కొబ్బరి తోటల పునరుద్ధరణ పథకం అమలులో ఉంది. ఈ పథకం కేవలం కొబ్బరి రైతుల కోసం మాత్రమే ఏర్పాటు చేయబడింది. నష్టపోయిన కొబ్బరి రైతులకు ప్రభుత్వం ఈ పథకం కింద సాయం అందిస్తుంది. చనిపోయిన కొబ్బరి రేట్లు–, కాయలు కాయని చెట్లకు ప్రభుత్వం డబ్బుల ఇస్తుంది. గతేడాది మే, జూన్ నెలలో రాష్ట్ర వ్యాప్తంగా చనిపోయిన, కాయలు కాయని చెట్లను ఉద్యానవన శాఖ గుర్తించింది. రైతుల పేర్లు నమోదు చేసుకుంది. నష్టపోయిన ఆ రైతులకు ఆర్థిక సాయం కింద కొంత డబ్బు వారి అకౌంట్లలో పడింది. ప్రభుత్వం ఒక్కో చెట్టుకు 1000 రూపాయలు సాయం చేసింది. కోనసీమలో 850 హెక్టార్లలో 23 వేలకు పైగా కొబ్బరి చెట్లకు ప్రభుత్వం డబ్బులు విడుదల చేసింది. 1330 రైతులకు ఏకంగా 2.3 కోట్ల రూపాయలు వారి అకౌంట్లో జమ అయ్యాయి. కోనసీమ రైతులు తప్పని సరిగా కొబ్బరి చెట్ల పునరుద్ధరణ స్కీమును వినియోగించుకోవాలని ఉద్యానవన శాఖ అధికారులు తెలిపారు. హెక్టారుకు 32 చెట్లకు పరిహారం అందిస్తామని అన్నారు. ఇక, ఈ పథకం ప్రతి ఐదేళ్లకు ఒకసారి మాత్రమే అమలు చేస్తారు. ఒకసారి ఈ పథకం కింద లబ్ధి పొందితే.. తర్వాత సంవత్సరం ఈ పథకం వారికి వర్తించదు. సాధారణంగా కొబ్బరి చెట్లు ప్రదేశం అనుకూలతను బట్టి 60 నుంచి 100 సంవత్సరాల వరకు బతుకు తాయి. చెట్ల రకం బట్టి 3 నుంచి 5 సంవత్సరాల్లో కాయలు కాయటం మొదలవుతుంది. ఒక చెట్టు– సంవత్సరానికి 75 కాయల్ని కాస్తుంది. కొన్ని చెట్లు వంద అడుగులు పైనే పెరుగుతాయి.

# జగన్ తీరు మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారు

**జగన్ రాప్తాడు పర్యటన అంతా డ్రామా**
**పోలీసులును బట్టలూడదీసి కొడతానంటారా**
**ఇదేనా ఓ మాజీ సిఎం మాట్లాడే భాష**
**వచ్చిన హెలికాప్టర్ ఎలా వెళ్లగలిగింది**
**మండిపడ్డ హోంమంత్రి వంగలపూడి అనిత**



విశాఖపట్టణం,,ఏప్రిల్ 09 ఆంధ్ర ప్రగతి : :వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. రాప్తాడు పర్యటన మరోసారి అధికార, ప్రతిపక్షం మధ్య మాటల యుద్ధానికి తెరలేపింది.. అయితే మంగళవారం జగన్ టూర్ డ్రామాను తలపించింది.. ఏదో రకంగా శవ రాజకీయాలు చేయాలని చూస్తున్నారని అంటూ ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు.. విశాఖలో మీడియాతో మాట్లాడిన ఆమె.. వైసీపీ హయాంలో ఐపీసీ సెక్షన్ ప్రకారం కాకుండా వైసీపీ సెక్షన్ ప్రకారం పోలీసులు వ్యవహరించారని విమర్శించారు.. ఇక, జగన్ పర్యటన కోసం 1100 మంది పోలీసులను పెట్టాం.. జగన్ వెళ్లే ప్రాంతం చాలా సెన్సిటివ్ ఏరియా.. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకున్నాం.. కానీ, వాట్సాప్ లో రెచ్చగొట్టే మెసేజ్ పెట్టారు.. కావాలని ఓ సీన్ క్రియేట్ చేయాలని చూశారని మండిపడ్డారు. హెలిపాడ్ దగ్గరకు తోసుకుంటూ, నెట్టుకుంటూ వచ్చారు.. కొంతమంది పోలీసులకు గాయాలయ్యాయి.. ఇంతచేసి పోలీసులను తప్పు పడుతున్నారని అని జగన్‌పై హోంమంత్రి అనిత ఫైర్ అయ్యారు. 12.42 కిలో మీటర్ల రోడ్డు మార్గం కన్ఫర్మ్ అయ్యింది.. కొద్ది నిమిషాల్లో చాపర్ బయలుదేరిపోయింది.. ఇదంతా ముందస్తు ప్రణాళిక మేరకే సగింది. ఇలా కూడా ఆలోచన చేస్తారా? అనిపించిందని వ్యాఖ్యానించారు. జగన్ మాట్లాడుతుంటే వైసీపీ 5 ఏళ్ల జగన్ అరాచక పాలన గుర్తుకొచ్చింది.. చంద్రబాబు ప్రతిపక్ష నేతగా వున్నప్పుడు విశాఖ ఎయిర్ పోర్ట్ ఘటన జనాలు మర్చిపోలేదు.. ముసుగులేసుకుని కస్టోడీయల్ టార్చర్ ప్రజలు మర్చిపోతారనుకుంటున్నారా? ఇలాంటి సంస్కృతి మాది కాదు.. ఇప్పటి సీఎం, డిప్యూటీ– సీఎం, స్పీకర్, డిప్యూటీ స్పీకర్, హోంమంత్రిపై అనేక కేసులు ఉన్నాయి.. ఖాకీ చొక్క ఊడదీస్తానని మాజీ సీఎం అనొచ్చా.. అని ప్రశ్నించారు.. వైసీపీ హయాంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు 2800 పై చిలుకు హత్యలు జరిగాయి.. ఇలా ప్రవర్తిస్తేనే 151 నుంచి 11 కి దిగిపోయావు.. నువ్వు మారకపోతే అవి కూడా రావని అనిత ఎద్దేవా చేశారు.. వైసీపీ వాళ్ల తీరు మారకపోతే చట్టం తనిపని తను చేసుకుపోతుందన్నారు. ఇక, జగన్ ని వదిలి చాపర్ వెళ్లిపోవడంపైనా సమగ్ర దర్యాప్తు చేస్తాం అన్నారు.. పెందుర్తి ట్రాఫిక్ అంశంపైనా పోలీసులు తప్పులేదు.. అవన్నీ అవాస్తవాలు అని హోం మంత్రి వంగలపూడి అనిత కొట్టిపారేశారు.. మొత్తానికి జగన్ మోహన్ రెడ్డి డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. రాప్తాడు నియోజకవర్గానికి వెళ్తున్న జగన్మోహన్ రెడ్డికి 1100 మంది పోలీసులతో రక్షణ ఇచ్చామన్నారు. 250 మంది పోలీసులు హెలిపాడ్ వద్ద ఉన్నారని తెలిపారు. వీఐపీని తీసుకువెళ్లడానికి వీలుకాని హెలికాప్టర్ 15 నిమిషాల్లో ఎలా ఎగిరి వెళ్లిందని ప్రశ్నించారు. ప్లాన్ ప్రకారం ఇదంతా చేశారని అనిపిస్తోందని... వీటన్నింటి పైన విచారణ కొనసాగుతుందని తెలిపారు. మాట్లాడితే లా అండ్ ఆర్డర్ లేదు లా అండ్ ఆర్డర్ లేదు అంటున్నారని.. గతంలో చంద్రబాబు బయటికి రాకుండా అడ్డుకున్నారని.. ఎయిర్‌పోర్టుల్లో గుండాలను పెట్టి, అడ్డుకున్నారని గుర్తుచేశారు. పార్టీ కార్యాలయాల మీద దాడులు చేయించారని.. ఇలాంటివన్నీ చేసింది జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. కస్టోడియల్ టార్చర్ అనేది జగన్మోహన్ రెడ్డి సంస్కృతి అని.. తమది కాదని స్పష్టం చేశారు. గతంలో జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నించి నందుకు తమ మీద అనేక మంది మీద కేసులుపెట్టారన్నారు. పులివెందుల ఎమ్మెల్యేగా వన్ ప్లస్ వన్ సెక్యూరిటీ ఇవ్వాలని.. కానీ ఒక మాజీ ముఖ్యమంత్రిగా జగన్‌కు జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఇస్తున్నామని చెప్పారు. ఇవ్వాల్సిన భద్రత కన్నా ఎక్కువ భద్రత ఇస్తున్నామని వెల్లడించారు. పోలీసుల బట్టలు ఊడదీస్తామంటూ మాట్లాడే పద్ధతి సరియైనదేనా అని ప్రశ్నించారు. ఎవరైనా పోలీస్ డిపార్ట్‌మెంట్ మీద శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా మాట్లాడినా, పోస్టులు పెట్టినా తగిన విధంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భద్రతా వైఫల్యం ఆరోపణలపై హోం మంత్రిగా తాను చర్చకు సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ స్వయంగా మీటింగ్ పెట్టి.. పార్టీ నిర్ణయాన్ని, ప్రభుత్వం నిర్ణయాన్ని గౌరవించాలని.. ఎవరు బయటకు రావద్దని పిలుపునిచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా హోంమంత్రి అనిత వెల్లడించారు.

# దేశీయంగా ఆక్వా మార్కెట్ పెంచాలి

## ప్రతీకార సుంకాలను అవకాశంగా తీసుకోవాలి -దేశీయంగా వాడకం పెంచేలా చర్యలు చేపట్టాలి

ఏలూరు,ఏప్రిల్ 09 ఆంధ్ర ప్రగతి :
మన దేశ ఆక్వా ఎగుమతులపై అమెరికా 26 శాతం సుంకం విధించడంతో రొయ్యల సాగు రైతులు బేజారవుతున్న వేళ,చంద్రబాబు ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.రొయ్యలను దేశంలోని మార్కెట్లకు ఎగుమతి చేసి, నష్టాలను పూడ్చుకునేలా ఆక్వా రైతులకు తోడ్పాటు ఇవ్వాలి. దీంతో మాంసం ప్రియులకు రొయ్యలు అందుబాటులోకి వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఈ సంక్షోభాన్ని వ్యాపార అవసరంగా మార్చుకోగలిగితే మంచిది. ట్రంప్ టారిఫ్‌లతో మన ఆక్వా రంగం కుదేలవుతున్న వేళ దేశీయంగా మార్కెట్‌ను పెంచితే మంచిది. దేశంలో 60శాతం మంది మాంసం ప్రియులకు రొయ్యలు దక్కడం లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం భరోసా ధర కల్పించి రైతులకు ఊరట కల్పించేలా చర్యలు తీసుకోవాలి.సవాలక్ష సమస్యతో సతమతమవుతున్న ఆక్వా రైతులకు అమెరికా విధించిన 26 శాతం సుంకం కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఇప్పటికే ఆక్వా రైతులు సమావేశాలు ఏర్పాటు– చేసుకుని ఒక నిర్ణయానికి వచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకటి, రెండు రోజుల్లో స్పందించి తమ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే మూకుమ్మడిగా క్రాప్‌హాలిడే ప్రకటించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరిస్తున్నారు. అయితేఇం÷–దుకు ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలి. వంద కౌంట్‌ను రూ.220కు కొనుగోలు చేయాలని ఎగుమతి వ్యాపారులకు చంద్రబాబు



సూచించారు. అయితే, ఈ ధర తమకు గిట్టుబాటు– కాదని రైతులు అంటున్నారు. మిర్చి రైతుల పరిస్థితి మాదిరిగానే తమ పరిస్థితీ మారనుందని, భవిష్యత్తులో ఈ ధర పెరగకపోగా తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాతావరణ ప్రతికూల పరిస్థితులు, విద్యుత్ కోతలను అధిగమించి రైతులు ఈ ఏడాది రొయ్యలను సాగు చేశారు. గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ఫిబ్రవరిలో రొయ్యలకు మంచి ధర లభించింది. 30 కౌంట్‌కు రూ.610 చొప్పన అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ ఏర్పడింది. అదే సమయంలో 100 కౌంట్ ధర రూ.260 నుంచి రూ.270 వరకూ పలికింది. దీంతో, వేసవిలో కూడా లాభాల పంట పండిస్తుందనే ఆశతో మార్చిలో రైతులు ఉత్సాహంగా సాగు ప్రారంభించారు. అయితే, అమెరికా ప్రతీకార సుంకం ప్రభావం ఆక్వా రంగంపై తీవ్రంగా పడింది. రొయ్యల ధరలు ఒక్కసారిగా పతనమయ్యాయి. 100 కౌంట్ రూ.200కు పడిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ధరపై రైతులు పెదవి విరుస్తున్నారు. కౌంట్ ఒక్కంటికీ రూ.20 నష్టం ప్రస్తుతం వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పెద్ద రైతుల వద్ద రూ.10 వ్యత్యాసంలో ఆ ధరకు కొనుగోలు చేస్తున్నారు, చిన్న రైతులను దళారులు నిలువు దోపిడీ చేస్తున్నారు. ప్రభుత్వ మద్దతు ధరకు రూ.20 నుంచి రూ.30 వరకూ కోత విధిస్తున్నారు. చెరువు నుంచి పట్టిన తర్వాత నిల్వ చేసుకునే అవకాశాలు లేకపోవడంతో తెగనమ్ముకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా వైఖరిలో మార్పులేకపోతే భవిష్యత్తులో ధర మరింత తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం 50 కౌంట్ రూ.320కు మించడంలేదు. 80 కౌంట్ రూ.240 మాత్రమే ఉంది. అత్యధిక మంది రైతుల వద్ద 100 కౌంట్ పంట ఉంది. ఎకరా విస్తీర్ణంలో రొయ్యల సాగుకు రూ.90 వేల నుంచి రూ.1.25 లక్షలకు వరకూ పెట్టుబడి అవుతోంది. ఎకరాకు 3 నుంచి 4 టన్నుల దిగుబడి వస్తుంది. పంట బాగా ఉంటే ఒక్కోసారి 5 టన్నుల వరకూ కూడా వచ్చే అవకాశం ఉంది. .ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన ధరకు ఎకరాకు రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకూ నష్టం వస్తుందని ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 1.10 లక్షలు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 80 వేల ఎకరాల్లో రొయ్యల సాగు జరుగుతోంది.

--------------------

# ట్రంప్ సుంకాలపై చైనా ఎదురుదాడి

## ట్రంప్ నిర్ణయాలతో మార్కెట్లపై ప్రభావం - ప్రతీకార సుంకాలతో బదులు తీర్చుకున్న డ్రాగన్

న్యూఢిల్లీ,,ఏప్రిల్ 09 ఆంధ్ర ప్రగతి :
అగ్రరాజ్యం అమెరికా, డ్రాగన్ దేశం చైనా మధ్య టారిఫ్ వార్ మరింత ముదిరింది. ఈ వ్యవహారం ఆసియా మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతోంది. దీంతో మార్కెట్లు ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. ట్రంప్ సుంకాల నిర్ణయంతో లక్షల కోట్లు మదుపురుల పెట్టుబడి ఆవిరవుతోంది. దేశంలో వ్యతిరేకత వస్తున్నా..అనేక దేశాలు హెచ్చరిస్తున్నా ట్రంప్ మూర్ఖంగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో ట్రంప్ బెరింపులను చైనా కూడా పట్టించుకోవడం లేదు. అమెరికా ఇటీవల ప్రతీకార సుంకాలను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సుంకాలపై చైనా గట్టిగానే బదులిచ్చింది. డ్రాగన్ దేశం సైతం ప్రతీకార సుంకాలను ప్రకటించింది. అయితే, సుంకాలను వెనక్కి తీసుకోవాలని.. లేకపోతే మరింత సుంకాలను ప్రకటించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. చైనా వెనక్కి తగ్గకపోవడంతో ట్రంప్ అన్నంత పని చేశారు. చైనా వస్తువులపై భారీగా సుంకాలను ప్రకటించారు. తాజా సుంకాలతో 104శాతానికి సుంకాలు చేరాయి. కొత్తగా ప్రకటించిన సుంకాలు వెంటనే అమలులోకి వస్తాయని వైట్‌హౌస్ వెల్లడించింది. ఏప్రిల్ 2న అమెరికా చైనాపై



34శాతం సుంకాలను విధించింది. దీనికి స్పందనగా డ్రాగన్ దేశం సైతం అగ్రరాజ్యంపై 34శాతం సుంకాలు విధించింది. చైనా కొత్తగా ప్రకటించిన 34శాతం సుంకాలను ఉపసంహరించుకోకపోతే 50శాతం అదనంగా సుంకాలను ప్రకటిస్తామని ట్రంప్ హెచ్చరించారు.
ఏప్రిల్ 9 నుంచి అమలులోకి వస్తాయని.. దాంతో పాటు చైనాతో అన్ని చర్చలు సైతం రద్దు చేస్తామని స్పష్టంచేశారు. దీనికి అమెరికా ప్రతీకార సుంకాలు ఏకపక్షమని.. రెచ్చగొట్టడమేనంటూ చైనా స్పందించింది. తాము సైతం ప్రతీకార సుంకాలను ప్రకటించామని.. భవిష్యత్‌లోనూ మరిన్ని సుంకాలు పెంచుతామని ఘాటు–గా బదులిచ్చింది. సార్వభౌమాధికారం, భద్రతా, అభివృద్ధి తదితర ప్రయోజనాలు కాపాడు కునేందుకు ప్రతీకార చర్యలు తీసుకుంటామని చైనా వాణిజ్యమంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా.. ఏప్రిల్ 2న ట్రంప్ భారత్‌పై 26శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.వియత్నాంపై 46 శాతం, చైనాపై 34 శాతం, తైవాన్‌పై 32 శాతం, దక్షిణ కొరియాపై 25 శాతం, జపాన్‌పై 24 శాతం, యూరోపియన్ యూనియన్‌పై 20 శాతం సుంకాన్ని ప్రకటించారు. ఆయా దేశాలు అమెరికాపై చాలా ఎక్కువ సుంకాలను విధిస్తున్నాయని, వాటిపై ప్రతీకార సుంకాలను విధిస్తున్నామని ట్రంప్ వ్యాఖ్యానించారు. యూఎస్–చైనా టారిఫ్ వార్ మరింత ముదిరే అవకాశం ఉన్నది. అమెరికా విధించిన కొత్తగా ప్రకటించిన సుంకాలపై చైనా సైతం ఎంత మేర సుంకాలు విధిస్తుందో చూడాల్సిందే. టారిఫ్ వార్ మరింత ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ టారిఫ్ వార్ కారణంగా ఇతర దేశాలపై సైతం భారీ ప్రభావం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలిన విషయం తెలిసిందే. తాజాగా సుంకాల ప్రకటనతో మార్కెట్లు ఎలా గట్టెటెక్కుతాయో వేచి చూడాల్సిందే.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ఏప్రిల్,మే,జూన్ నెలల్లో ముమ్మరంగా ఉపాధి హామీ పనులను కల్పించి 90 శాతం లక్ష్యాన్ని సాధించాలి

**జూన్ లోపు ఫార్మ్ పాండ్స్ నిర్మాణాలను పూర్తి చేయాలి**

**తాగు నీటి సమస్యలు రాకుండా పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేయాలి**

**రీ సర్వే లో తప్పులు చేస్తే చర్యలు తప్పవు**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**






**కర్నూలు ఏప్రిల్ 09 ఆంధ్ర ప్రగతి :** ఏప్రిల్,మే,జూన్ నెలల్లో ముమ్మరంగా ఉపాధి హామీ పనులను కల్పించి, 90 శాతం లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ నుండి ఉపాధి హామీ, త్రాగు నీరు, రీ సర్వే, గ్రామ,వార్డు సచివాలయాల కార్యకలాపాలు, పీజీఆర్ఎస్ అంశాలపై స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో ఉపాధి హామీ పథకం అమలు బాగా జరిగిందని, పనుల కల్పన, మెటీరియల్ కాంపొనెంట్ ఖర్చు లో 99 శాతం లక్ష్యాలను సాధించామని, అలాగే కూలీలకు సగటు వేతనం 286 రూపాయలు ఇచ్చి రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉన్నామని, ఎంపిడిఓ లు, ఏపివో లు, డ్వామా సిబ్బంది, పంచాయతీ రాజ్ శాఖ అధికారులను అభినందించారు..

ఏప్రిల్, మే, జూన్ లో వ్యవసాయ పనులు ఉండవు కాబట్టి ఉపాధి హామీ కింద ఈ సమయంలో ఎక్కువగా పనులు కల్పిస్తే కూలీలకు ప్రయోజనం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు..కాబట్టి ఈ నెలల్లో ముమ్మరంగా పనులు కల్పించి నిర్దేశించిన లక్ష్యంలో 90 శాతం సాధించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ఈ వేసవి లో ఫార్మ్ ఫాండ్ లు, పశువుల నీటి తొట్టెల నిర్మాణాలు, చెరువుల్లో పూడిక తీత పనులు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, ఈ పనులు రైతులకు, ప్రజలకు ఎంతగానో ఉపయోగకరమైన పనులని, అదే విధంగా పశువుల నీటి తొట్టెల నిర్మాణాలు ఎండా కాలంలో పశు, పక్ష్యాదుల దాహార్తి తీర్చేందుకు ఉపయోగపడే మంచి కార్యక్రమమని కలెక్టర్ పేర్కొన్నారు.. జిల్లాలో 8 వేల 500 ఫార్మ్ ఫాండ్ ల నిర్మాణాలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు 5661 నిర్మాణాలకు మంజూరు ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని, ఇందులో 1268 ప్రోగ్రెస్ లో ఉన్నాయని, 437 పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. ఆదోని, పెద్దకడుబూరు, సి.బెళగల్ , కౌతాళం, మంత్రాలయం, హొళగుంద మండలాలలో ఇంకా శాంక్షన్ లు ఎందుకు పెండింగ్ ఉన్నాయని, కలెక్టర్ ఎంపిడిఓ లను ప్రశ్నించారు.. జూన్ నాటికి ఫామ్ పాండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని చెప్తుంటే, ఇంకా శాంక్షన్ లు కూడా తీసుకోకపోతే ఎలా అని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వర్షాకాలం మొదలయ్యేలోపు ఫార్మ్ పాండ్స్ నిర్మాణాలు కచ్చితంగా పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. పశువుల నీటి తొట్టె నిర్మాణాలను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు.. గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న గోకులంలు పూర్తి చేయడంతో పాటు, ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన లక్ష్యాలను కూడా సాధించాలన్నారు.

తాగునీటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, జిల్లాలో ఎక్కడా తాగు నీటి సమస్యలు రాకుండా పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ..ప్రతి మండలంలో తాగునీటికి సంబంధించి ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, ఎక్కడైనా తాగునీటి సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ కు తెలిపేలా, అందుకు సంబంధించిన ఫోన్ నెంబర్ ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.చిన్న చిన్న మరమ్మత్తులు ఉంటే పంచాయతీ నిధులతో చేయాలని, అంతకుమించి అయితే మండల పరిషత్, జిల్లా పరిషత్ నిధులతో రిపేర్లు చేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పత్రికల్లో వచ్చిన వార్తలను ప్రస్తావిస్తూ, ఆయా మండలాల్లో తాగునీటి సమస్యలను పరిష్కరించారా అని ఎంపిడిఓ లను , ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులతో ఆరా తీశారు.. తాగునీటి సమస్యలు రాకుండా డిపిఓ, డివిజనల్ పంచాయతీ అధికారులు, ఈవోపీఆర్డీలు పంచాయతీ సెక్రటరీలు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లు పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు..స్పెషల్ ఆఫీసర్లు కూడా ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు.. వాటర్ సోర్స్ ఎక్కడ ఉంది? తగినంత నీరు ఉందా? ఉన్న నీటిని జూన్ చివరి వరకు ఎలా వినియోగించాలి? తదితర అంశాలపై సమీక్ష నిర్వహించుకుని ఒక ప్లాన్ తయారు చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఎక్కడైనా నీటి కోసం ప్రజలు రోడ్డు ఎక్కినట్లు వార్తలు వస్తే సీరియస్ గా తీసుకుంటామన్నారు.. గోనెగండ్ల మండలం ఏఈ ఆర్డబ్ల్యూఎస్ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరు కాకపోవడంతో షోకాజ్ నోటీస్ జారీ చేయాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ని ఆదేశించారు...రీసర్వే జాగ్రత్తగా చేయాలని, ఎక్కడా తప్పులు జరగకూడదని కలెక్టర్ తహసీల్దార్లను ఆదేశించారు.. గతంలో వచ్చిన తప్పులు పునరావృతమైతే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.. పిజిఆర్ఎస్ కు సంబంధించి ఆయా మండలాల్లో వచ్చిన సమస్యలను సక్రమంగా పరిష్కరించకుండా కలెక్టరేట్ కు పంపిస్తున్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు..భూ సంబంధిత సమస్యలపై సమీక్ష నిర్వహిస్తామని, అందుకు సంబంధించి రిమార్కులతో నివేదికను సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ తహసీల్దార్ లను ఆదేశించారు. రెవిన్యూ అంశాలపై సబ్ కలెక్టర్, ఆర్ డి వో లు ప్రతిరోజు తహసీల్దార్లతో సమీక్షలు నిర్వహించుకోవాలని కలెక్టర్ సూచించారు.. క్యాస్ట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ రిపోర్ట్ ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారని, అభ్యర్థులకు ఇబ్బంది లేకుండా త్వరితగతిన రిపోర్ట్ ఇవ్వాలని కలెక్టర్ తహసీల్దార్ లను ఆదేశించారు.

గ్రామ వార్డు సచివాలయాల కార్యకలాపాలకు సంబంధించి మిస్సింగ్ సిటిజన్ హౌస్ హోల్డ్ , ఈ కేవైసీ లను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు.. అదే విధంగా 0 నుండి 6 ఏళ్ళ వయసు పిల్లలకు ఆధార్ నమోదు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.. అన్ని మండలాల్లో ఆధార్ సెంటర్ లను ఏర్పాటు చేసి, ఆధార్ నమోదు చేయించాలని, అలాగే బర్త్ సర్టిఫికెట్ లేని వారికి సర్టిఫికెట్ ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్డీవోలను ఆదేశించారు.. ఈ ప్రక్రియను డ్రైవ్ మోడ్ లో నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ రీ సర్వే కి సంబంధించి గ్రౌండ్ ట్రూతింగ్ పనులు పూర్తి చేసిన వెంటనే సర్టిఫికేట్ పంపాలని తహసీల్దార్లను ఆదేశించారు... అదే విధంగా మద్దికెర, సి.బెళగల్ మండలాల్లో గ్రౌండ్ ట్రూతింగ్ ఇంకా పెండింగ్ ఉందని, పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు... అదే విధంగా పత్తికొండ, కృష్ణగిరి మండలాలలో వెక్టరైజేషన్ ఇంకా పెండింగ్ లో ఉందని, పూర్తి చేసి ఉంటే గూగుల్ షీట్ లో అప్లోడ్ చేయాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత తహసీల్దార్ లను ఆదేశించారు..

---

# పిఠాపురం వర్మ కొత్త డిమాండ్... బాబుని ఇరకాటంలో పెట్టేలా !



ఏప్రిల్ 09 ఆంధ్ర ప్రగతి :

తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎపుడు ఏమి చేయాలో తెలుసు. ఆయన పార్టీ పరంగా కానీ ప్రభుత్వ పరంగా కానీ నిర్ణయాలను ఎంతో ఆలోచించి తీసుకుంటారు. బాబుకు సలహాలు ఇచ్చే పని ఎవరు చేసినా అది తప్పే అవుతుంది. పైగా టీడీపీ వంటి క్రమశిక్షణ కలిగిన పార్టీలో అలాంటివి కుదరవు. ఇదిలా ఉంటే పిఠాపురం వర్మ అటు తిరిగి ఇటు తిరిగి ఒక కొత్త డిమాండ్ ని అందుకున్నారు. లోకేష్ కి టీడీపీ సారధిగా నియమించాలని ఆయన కోరుతున్నారు. అంటే బాబు టీడీపీ అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకుని తనయుడికి బాధ్యతలు అప్పగించడం అన్న మాట. నిజానికి చూస్తే తెలుగుదేశం పార్టీలో జాతీయ కార్యదర్శిగా ఉన్నా లోకేష్ నే మొత్తం పర్యవేక్షణ చేస్తున్నారు అన్నది ప్రచారంలో ఉంది. అంతే కాదు లోకేష్ పలుకుబడి పార్టీలో చాలానే పెరిగింది అని అంటున్నారు. ఈ నేపధ్యంలో లోకేష్ కి ఆ పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఎపుడు ఇవ్వాలన్నది చంద్రబాబుకు తెలియనిది కాదు అని అంటున్నారు. అయితే పిఠాపురం వర్మ సడెన్ గా లోకేష్ ని పార్టీ సారధిగా చేయాలని డిమాండ్ చేశారు. ఆయన యువగళం పాదయాత్ర చేయడం వల్లనే ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిందని చెప్పారు. టీడీపీకి నారా లోకేష్ నాయకత్వం అవసరం అని కూడా వర్మ గట్టిగా చెబుతున్నారు లోకేష్ నాయకత్వంలో టీడీపీ మరిన్ని విజయాలు సాధిస్తుందని కూడా ఆయన నమ్మకంగా చెబుతున్నారు. టీడీపీకి భవిష్యత్తు నాయకులు ఉండాలని వర్మ కోరారు. 2047 అన్నది ఏపీ ప్రగతికి మాత్రమే కాకుండా తెలుగుదేశం పార్టీకి కూడా ఉండాలని ఆయన కోరుతున్నారు మసూద్ అజాద్ బంధువు హతం లోకేష్ భావి తరాలకు నాయకుడని ఆయన వల్ల యువత టీడీపీ వైపు పెద్ద ఎత్తున టర్న్ అయింది అని అన్నారు. అంతే కాదు అన్ని వర్గాల ప్రజలూ టీడీపీ వైపు చూసేలా లోకేష్ నాయకత్వం ఉందని చెప్పారు. మొత్తానికి వర్మ డిమాండ్ ఏంటి అంటే అర్జెంటుగా లోకేష్ కి పార్టీ పగ్గాలు ఇవ్వాలని. ఇక పిఠాపురంలో చూస్తే వర్మ వర్సెస్ జనసేనగా రాజకీయం సాగుతోంది. ఆయనకు ఎమ్మెల్సీ పదవి కూడా దక్కలేదు. ఇటీవల ఎమ్మెల్సీ జనసేన నేత నాగబాబు పర్యటన కూడా రచ్చగా సాగింది. ఈ సమయంలో ఉన్నట్లుండి వర్మ లోకేష్ నినాదాన్ని అందుకోవడం వెనక ఏమై ఉంటుంది అంతా చర్చిస్తున్నారు. 4 ఏళ్ల పాపను ముసలివాడికి కట్టబెడతారా? గతంలో ఇదే వర్మ లోకేష్ ని కాబోయే సీఎం గా పేర్కొంటూ డిమాండ్ చేశారు. దాని మీద కూడా తర్వాత చాలా మంది నాయకులు మాట్లాడడంతో అది రచ్చగా మారింది. చివరికి టీడీపీ అధినాయకత్వం కలుగచేసుకుని ఈ సమయంలో ఈ తరహా డిమాండ్లు వద్దని వారించింది దాంతో దానికి బ్రేక్ పడిపోయింది. అయితే ఇపుడు మరో రూట్ లో వర్మ వచ్చారని అంటున్నారు. టీడీపీ ప్రెసిడెంట్ లోకేష్ అని ఆయన కోరుతున్నారు. మిగిలిన వారు కూడా ఈ నినాదం అందుకుంటే కనుక బాబుకు ఇరకాటమే అని అంటున్నారు. అయితే ఇలాంటి డిమాండ్లతో వర్మ ఏమి సాధిస్తున్నారు అన్న చర్చ కూడా ఉంది. లోకేష్ అయితే తనకు మరింత పార్టీలో ప్రభుత్వంలో వెసులుబాటు దొరుకుతుందని ఆయన భావిస్తున్నారా అన్న చర్చ కూడా ఉంది. లోకేష్ టీం లో చేరడం ద్వారానే పిఠాపురంలో తన హవా నిలబెట్టుకోవడంతో పాటు జనసేనను తట్టుకుని నిలబడగలను అని ఆయన భావిస్తున్నారా అన్న చర్చ కూడా ఉంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో. మొత్తానికి వర్మ ప్రశాంతగా ఉన్న టీడీపీలో ఒక రాయి వేసి కెలికారు. దాని పర్యవసానాలు ఎలా ఉంటాయో చూడాల్సి ఉంది.

---

## భారతదేశంలో జైనానిది విడదీయలేని బంధం

**ఉగ్రవాదం లాంటి సవాళ్లకు జైనమత విలువలే సమాధానం**

**మహవీర్ జయంత్యుత్సవంలో ప్రధాని మోడీ**



న్యూఢిల్లీ,ఏప్రిల్ 09 ఆంధ్ర ప్రగతి :భారత దేశానికి గుర్తింపు తీసుకురావడంలో.. జైన మతం వెలకట్టలేని పాత్రను పోషించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచానికి సవాళ్లుగా మారిన ఉగ్రవాదం, యుద్ధం, పర్యావరణ పరిరక్షణ లాంటి సమస్యలకు.. జైన మత విలువలు సమాధానం ఇవ్వగలవన్నారు. నవకర మహామంత్ర దివస్ సందర్భంగా ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రాచీన మతానికి చెందిన సంప్రదాయాన్ని, వారసత్వాన్ని, ప్రబోధనలను రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టు-బడి ఉందని మోదీ తెలిపారు. పార్లమెంట్ బిల్డింగ్ లో జైన తీర్థంకరుల విగ్రహాలు ఉన్నట్లు- చెప్పారు. జైన మతంలో ఉన్న అనేకాంతవాదం గురించి ఆయన ప్రస్తావించారు. నిజం అనేది అనేక రూపాల్లో వ్యక్తం అవుతుందన్నారు. జైన మతంలో ఒకరిపై ఒకరు ఆధారపడుతారన్న వాస్తవాన్ని గుర్తింపు ఉందని, అందుకే వాళ్లు స్వల్ప స్థాయిలో కూడా హింసను ఆమోదించరన్నారు. శాంతి, సామర్యం, పర్యావరణ పరిరక్షణలో ఇదే కీలకం అన్నారు. భారతీయ ఆధ్యాత్మిక వైభవానికి జైన సాహిత్యం వెన్నుముకగా నిలుస్తుందన్నారు.

-----------------

# విభజన సమస్యలపై కేంద్రం దృష్టి

**ఆయా శాఖలకు కేంద్ర హోంశాఖ ఆదేశాలు**



న్యూఢిల్లీ,ఏప్రిల్ 09 ఆంధ్ర ప్రగతి : విభజన సమస్యలకు మెల్లగా పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. ఎపిలో కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో ఆయా సమస్యలపై కేంద్రం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా అనేక అంశాలపై చర్చలు సాగుతున్నాయి. ఈ క్రమంలో ఏపీ పునర్విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఏపీ, తెలంగాణకు సంబంధించిన పలు అంశాలపై ఆయా శాఖలకు కేంద్రహోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఫిబ్రవరి 3న కేంద్రహోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ 15 శాఖల అధికారులతో సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. కేంద్ర రోడ్లు-ఉపరితల రవాణా, ఉక్కు, బొగ్గు గనులు, వ్యవసాయ, పెట్రోలియం, రైల్వే తదితర శాఖల ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఏపీ, తెలంగాణ ప్రభుత్వాల ప్రతిపాదనలతో పాటు- విభజన చట్టం ప్రకారం ఉన్న పెండింగ్ అంశాలపై చర్చించారు. ఆ సమావేశానికి సంబంధించిన మినిట్స్‌ను ఇటీవల ఏపీ, తెలంగాణ సీఎస్‌లకు కేంద్రహోంశాఖ పంపించింది. ఈ సమీక్ష సమావేశంలో అమరావతి-హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకి కేంద్రం పచ్చజెండా ఊపింది. డీపీఆర్ రూపకల్పనకు చర్యలు ప్రారంభించాలని కేంద్ర రోడ్లు, ఉపరితల రవాణాశాఖను హోంశాఖ ఆదేశించింది. తెలంగాణలో రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి అనుమతుల పక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఏపీలో మరో రిఫైనరీ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరిన నేపథ్యంలో ఆ మేరకు పెట్రోలియం శాఖకు హోంశాఖ సూచనలు చేసింది. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ పనులు ముమ్మరంగా కొనసాగించాలని.. రెండేళ్లలో అక్కడి నుంచి కార్యకలాపాలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని రైల్వేశాఖను ఆదేశించింది. విశాఖ, అమరావతి, కర్నూలు, హైదరాబాద్ కారిడార్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయని.. దానిపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని సూచించింది. గతంలో ఏపీలోని వెనుకబడిన ప్రాంతాలకు ఇవ్వాల్సిన నిధులు పెండింగ్‌లో ఉన్నందున విడుదలకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది. తెలంగాణకు ఆ నిధుల విషయంపై నీతిఆయోగ్‌తో చర్చించాలని అధికారులకు హోంశాఖ సూచించింది.

---

## సీనియర్ ఐఎఎస్ రోనాల్డ్ రోస్‌కు ఊరట

**తెలంగాణలో కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు**



హైదరాబాద్,ఏప్రిల్ 09 ఆంధ్ర ప్రగతి :సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ రోనాల్డ్ రోస్‌కు క్యాట్‌లో ఊరట లభించింది. రోనాల్డ్ రోస్ తెలంగాణలోనే కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం రోనాల్డ్ రోస్.. ఏపీ ప్రభుత్వంలో ఆర్థికశాఖ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఇక తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యే ముందు రోనాల్డ్ రోస్.. విద్యుత్ శాఖ కార్యదర్శిగా కొనసాగారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం.. కేటాయించిన రాష్ట్రాల్లోరిపోర్ట్ చేయాలని ఐఏఎస్ అధికారులను గతేడాది అక్టోబర్‌లో డీవోపీటీ- ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ ఉత్తర్వులపై క్యాట్, హైకోర్టును ఆశ్రయించినా ఆయా ఐఏఎస్‌లకు ఊరట దక్కలేదు. దీంతో తెలంగాణ నుంచి ఏపీకి వెళ్లాల్సిన వాణిప్రసాద్, వాకాటి కరుణ, రొనాల్డ్ రోస్, ఆమ్రపాలి తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యారు. వెంటనే ఏపీలో రిపోర్ట్ చేశారు. మొత్తానికి ఏడు నెలల తర్వాత క్యాట్‌లో రోనాల్డ్ రోస్‌కు ఊరట దక్కింది. తెలంగాణలోనే కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# మ్యాక్స్ వెల్ కు జరిమానా..




పంజాబ్ కింగ్స్ స్టార్ ఆల్ రౌండర్ గ్లెన్ మ్యాక్స్ వెల్ పై బీసీసీఐ కొరడా ఝుళిపించింది. మంగళవారం చెన్నై సూపర్ కింగ్స్ తో మ్యాచ్ సందర్భంగా క్రీడా పరికరాలను అవమానించి నందుకు గాను అతని మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించింది. ఐపీఎల్ ఆటగాళ్ల ప్రవర్తన నియామావళిలోని ఆర్టికల్ 2.2ను ఉల్లంఘించడం ద్వారా లెవల్ 1 నేరానికి పాల్పడినట్లుగా బీసీసీఐ తేల్చింది. దీంతో అతనికి శిక్ష విధించినట్లుగా తెలుస్తోంది. . ఇక మ్యాచ్ రిఫరీ విధించిన శిక్షను మ్యాక్స్ వెల్ ఒప్పుకోవడంతో దీనిప ఫర్దర్ గా ఎలాంటి హియరింగ్ ఉండబోదని తేల్చింది. ఇక ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్ లో టాస్ నెగ్గి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 219 పరుగులు చేసింది. యువ ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య ఐపీఎల్ సెకండ్ ఫాస్టెస్ట్ సెంచరీ (42 బంతుల్లో 103, 7 ఫోర్లు, 9 సిక్సర్లు) చేసిన ఇండియన్ గా నిలిచాడు. బౌలర్లలో ఖలీల్ అహ్మద్ (2/45) ఉన్నంతలో కాస్త ఫర్వాలేదనిపించాడు. అనంతరం ఛేదనలో మొత్తం ఓవర్లన్నీ ఆడిన సీఎస్కే 5 వికెట్లకు 201 పరుగులు చేసింది. ఓపెనర్ దేవన్ కాన్వే స్లో ఫిఫ్టీ (49 బంతుల్లో 69 రిటైర్డ్ ఔట్, 6 ఫోర్లు, 2 సిక్సర్లు)తో కాస్త విసుగెత్తించాడు. లోకీ ఫెర్గూసన్ రెండు వికెట్లతో సత్తా చాటాడు. ఈ విజయంతో పంజాబ్ నాలుగో ప్లేస్ కు ఎగబాకింది. ఐపీఎల్ ప్రవర్తన నియమావళి ప్రకారం ఆర్టికల్ 2.2లో క్రికెటర్ పరికరాలు, బట్టలు, గ్రౌండ్ ఎక్విప్మెంట్ ఇతర వస్తువులను అగౌరవ పరచడం నేరం. అందుకు తగినశిక్ష ఉంటుంది. అలాగే ఇదే అర్టికల్ కింద వికెట్లను తన్నడం, లేదా నిర్లక్ష్య పూరితంగా ప్రవర్తించడం, అలాగే అడ్వర్టైజింగ్ బోర్డులు, బౌండరీ ఫెన్సులు, డ్రెస్సింగ్ రూం డోర్లు, అద్దాలు, కిటికీలు, ఇతర వస్తువులపై ప్రతాపం చూపించడం నిషిద్ధం. మ్యాక్స్ వెల్ తాజాగా ఇలాంటి పనికి పాల్పడినందుకుగాను ఐపీఎల్ యాజమాన్యం శిక్ష విధించినట్లు తెలుస్తోంది. ఇక ఈ సీజన్ లో పంజాబ్ తరపున ఆడతున్న మ్యాక్స్ వెల్ అంతంతమాత్రంగానే రాణిస్తున్నాడు. ఇప్పటివరకు నాలుగు మ్యాచ్ లు ఆడిన మ్యాక్సీ.. కేవలం 31 పరుగులు మాత్రమే చేశాడు. ఫస్ట్ గుజరాత్ టైటాన్స్ పై డకౌట్ అయిన మ్యాక్సీ.. లక్నో సూపర్ జెయింట్స్ పై బ్యాటింగ్ చేయలేదు. ఆ తర్వాత రాజస్థాన్ రాయల్స్ పై 30 పరుగులతో ఫర్వాలేదనిపించాడు. ఇక తాజాగా చెన్నైతో జరిగిన మ్యాచ్ లో కేవలం ఒక్క పరుగుకే ఆలౌటై, నిరాశపర్చాడు. అయితే స్పిన్నర్ గా మాత్రం ఫర్వలేదనిపిస్తున్నాడు. గుజరాత్ , లక్నో, చెన్నై ఒక్కో వికెట్ చొప్పున మూడు వికెట్లు తీశాడు. రాజస్థాన్ పై మాత్రం వికెట్లేమీ రాలేదు. ఓవరాల్ విధ్వంసక ప్లేయర్ గా పేరున్న తన నుంచి భారీ ఇన్నింగ్స్ ను పంజాబ్ యాజమాన్యం ఆశిస్తోంది.

# ధోని ఐపీఎల్ నుంచి రిటైర్ కానున్నాడా?




మహేంద్ర సింగ్ ధోని అన్ని పార్మట్ క్రికెట్ టోర్నీల నుంచి నిష్క్రమించాడు. ఇప్పుడిక అతనికి మిగిలింది ఐపీఎల్ మాత్రమే. చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు వెన్నంటిగా, కుడిభుజంగా ఉంటూ వస్తున్న ఎంఎస్ ధోని ఎప్పుడు సడెన్ సర్ప్రైజ్ ఇస్తాడో తెలియని పరిస్థితి. రిటైర్మెంట్ ఆలోచన లేదన చెబుతున్నా ఆకశ్మిక నిర్ణయాలు అతనికి కొత్త కాదు.టీమ ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని ఒక్కొక్క క్రికెట్ ఫార్మట్ నుంచి వైదొలగిన విధానం అందర్నీ ఆశ్చర్య పరుస్తూనే సాగింది. కెప్టెన్ గా మంచి కెరీర్ కొనసాగుతుండగానే 2014 డిసెంబర్ నెలలో టెస్ట్ ఫార్మట్ క్రికెట్కు వీడ్కోలు పలికాడు. ఆ తరువాత 2020 ఆగస్టు 15న వన్డే, టీ20 ఫార్మట్కు గుడ్ బై చెప్పి అందరికీ షాక్ ఇచ్చాడు. వన్డే, టీ20 ఫార్మట్కు వీడ్కోలు పలకడం మాత్రం నిజంగా అందరికీ షాక్ ఇచ్చింది. అప్పట్నించి చెన్నై ఐపీఎల్ టీమ్ తరపున ఆడుతూనే ఉన్నాడు. ఐదేళ్లుగా మరో నిర్ణయం తీసుకోలేదు. ఇప్పటికీ తనలో ఆడే సత్తా, కీపింగ్ సామర్థ్యం ఉందని నిరూపిస్తూనే ఉన్నాడు. మూడేళ్ల క్రితం మాత్రం ఐపీఎల్ ఫ్రాంచైజీ కెప్టెన్సీ వదులుకున్నాడు. ఇప్పటికీ 43 ఏళ్ల వయస్సులో బ్యాటింగ్ పరంగా రాణించలేకున్నా కీపింగ్‌లో తనకెవరూ సాటిలేరని నిరూపిస్తున్నాడు. ఎంతకాలం ఇంకా కొనసాగుతాడంటే సీఎస్కే టీమ్ ఉన్నంతవరకూ అని చెప్పేవాళ్లున్నారు. సీఎస్కే యాజమాన్యం ధోనీని తప్పించే సాహసం చేయదనేది చాలా మంది నమ్మకం. ఐపీఎల్ టోర్నీలో అత్యంత పెద్ద వయస్సు కలిగిన ఆటగాడు ధోనీ మాత్రమే. అందుకే అందరి దృష్టి ఎప్పుడూ ధోనీపై ఉంటుంది.

అందరూ ఆతని రిటైర్మెంట్‌పై ఊహాగానాలు వ్యాప్తి చేస్తున్న తరుణంలో స్వయంగా ధోనీ స్పందించాడు. ఇప్పట్లో తన రిటైర్మెంట్ లేదని చెప్పేశాడు. తానిక ఐపీఎల్ ఆడాలా వద్దా అనేది నిర్ణయించుకునేందుకు మరో 10 నెలల సమయం ఉందని చెప్పాడు. జూలైతో 44వ ఏట అడుగుపెట్టనున్న తాను తన శరీరం ఎలా సహకరిస్తే అలా చేస్తానన్నాడు. అయితే ఎంత కూల్‌గా ఆడతాడో అతని నిర్ణయాలు కూడా అంతే కూల్‌గా ఉంటాయి. అందుకే ఐపీఎల్ రిటైర్మెంట్ ప్రకటన ఎప్పుడు ఉంటుందనేది అందరికీ ఆసక్తిగానే మారింది.

# నెం.3లో బ్యాటింగ్ తో నా కెరీర్ మలుపు తిరిగింది

## విరాట్ కోహ్లీ ఆసక్తికర వ్యాఖ్యలు




ఐపీఎల్‌లో ప్రస్తుతం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మంచి ప్రదర్శన చేస్తోంది. ఇప్పటివరకు ఆడిన నాలుగు మ్యాచుల్లో మూడింటిలో గెలిచి పాయింట్ల పట్టికలో 6 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. ఆ జట్టు స్టార్ బ్యాటర్ కోహ్లీ కూడా మంచి ఫామ్ లోనే ఉన్నాడు. ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న విరాట్.. తన ఐపీఎల్ కెరీర్ ప్రారంభం రోజులను గుర్తుచేసుకున్నాడు. అప్పుడు తాను ఎలాంటి ఒడుదొడుకులను ఎదుర్కొన్నాడు, గేమ్ ఛేంజిగ్ మూమెంట్స్ ఏంటి, ఇన్నేళ్లలో ఐపీఎల్ తనను ఓ మంచి ప్లేయర్ గా ఎలా తీర్చిదిద్దింది వంటి సంగతులను గుర్తుచేసుకున్నాడు. ఇంకా శ్రేయస్ అయ్యర్ గురించి కూడా మాట్లాడాడు.”ఐపీఎల్‌లో తొలిసారి ఆడినప్పుడు, పూర్తి ఆశ్చర్యానికి గురయ్యాను. అప్పటివరకు జహీర్ ఖాన్, యువరాజ్ సింగ్ తప్ప.. అనిల్ కుంబ్లే, రాహుల్ ద్రావిడ్ లాంటి జాతీయ స్థాయి దిగ్గజ క్రికెటర్స్ ను ఎప్పుడూ కలవలేదు. దీంతో వారున్న డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లడం నాకు ఓ కలల ప్రపంచంలా అనిపించింది. అయితే ఆ ఉత్సాహంతో పాటు ఒత్తిడి కూడా వచ్చింది. అప్పుడు నా ఆట స్థాయి, వాళ్ల రేంజ్ లో లేదని నాకు తెలుసు. కాబట్టి నేనేంటో నిరూపించుకోవాలి. ఆ ఒత్తిడే తొలి సీజన్‌లో నాకు కాస్త ఇబ్బందిగా మారింది. ఇప్పటికీ ఆ అనుభవం మర్చిపోలేనిది” అని విరాట్ కోహ్లీ అన్నాడు.రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)తో తన ప్రారంభ రోజులకు గుర్తుచేసుకున్నాడు విరాట్ కోహ్లీ. బ్యాటింగ్ ఆర్డర్‌లో నిలకడ స్థానం దొరికాకే, తన కెరీర్ మలుపు తిరిగిందని వివరించాడు. “ఆర్సీబీ తరపున మొదటి మూడేళ్లలో నాకు టాప్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసే అవకాశాలు తక్కువగా వచ్చాయి. నన్ను లోయర్ ఆర్డర్ లో పంపేవారు. అందుకే,అప్పుడప్పుడు మంచి ఇన్నింగ్స్ ఆడినప్పటికీ.. ఆ సమయంలో ఐపీఎల్‌లో పెద్దగా ప్రభావం చూపలేకపోయాను. కానీ 2009 సీజన్ నాకు కాస్త మంచిగా అనిపించింది. ఆ సీజన్ లో పిచ్‌లు నా ఆటకు అనుకూలంగా ఉండేది. బంతి బ్యాట్‌పైకి బాగా వచ్చేది. అందుకే నేను మరింత స్వేచ్ఛగా షాట్లు ఆడాను. నా కెరీర్‌లో అది కచ్చితంగా ఓ ఆసక్తికరమైన దశ. 2010 నుంచి నేను మరింత స్థిరంగా ప్రదర్శన చేయడం ప్రారంభించాను. 2011 సీజన్ నాటికి నేను రెగ్యులర్‌గా నెం.3లో బ్యాటింగ్ చేయడం ప్రారంభించాను. అప్పుడే నా ఐపీఎల్ కెరీర్ మలుపు తిరిగింది. “ అని కోహ్లీ వివరించాడు.రీసెంట్ గా ఓ మ్యాచులో తనకు సెంచరీ చేసే అవకాశం ఉన్న.. జట్టు కోసం 97 నాటౌట్ ప్రదర్శన చేశాడు శ్రేయస్ అయ్యర్. దీంతో అతడిపై ప్రశంసలు కురిశాయి. వ్యక్తిగత ప్రదర్శన కన్నా, జట్టు కోసం ఆడటమే అసలైన నాయకుడి లక్ష్యమని అయ్యర్ ను ప్రశంసించారు. అదే సమయంలో.. కోహ్లీ మాత్రం అలా కాదని, వ్యక్తిగత ప్రదర్శన కోసం ఆడుతాడని విమర్శలొచ్చాయి. ఇప్పుడు దాని గురించే విరాట్ పరోక్షంగా మాట్లాడాడు. క్రికెట్ లో ఇగో పనికిరాదని అన్నాడు. వ్యక్తిగత ప్రదర్శన కన్నా, మ్యాచ్ పరిస్థితుల ఆధారంగానే నిర్ణయాలు తీసుకోవడం తనకు ముఖ్యమని చెప్పాడు కోహ్లీ. ఎప్పుడు కూడా జట్టు కోసమే తాను ఆడినట్లు అన్నాడు. “ఇటీవల జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లలో చూస్తే ఇది అర్థమవుతుంది. ఓ మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్ బాధ్యత తీసుకుని, ముందుండి ఆడాడు. ఇక్కడ ఈగో(అహం) గురించి మ్యాటర్ కాదు. ఆ సమయంలో నేను గేమ్‌లో రిథమ్‌లో ఉండి ఉంటే, నేను ముందడుగు వేసి బాధ్యత తీసుకుని మరింత ఆడేవాడిని. నిర్ణయాలు తీసుకునే వాడిని. ఎవరూ ఫ్లోలో ఉంటే వారు ముందుంటారు అంతే. అయితే ఇది మరో ఆటగాడిని అధిగమించాలని కాదు. అలా అని నా దగ్గర ప్రతిభ లేదని కూడా కాదు. మ్యాచ్ పరిస్థితిని అర్థం చేసుకుని ముందుకు వెళ్లడమే నాకు ముఖ్యం. అదే నేను ఎప్పుడూ గర్వంగా భావిస్తాను.” అని విరాట్ చెప్పుకొచ్చాడు.



# గుజరాత్ జైత్రయాత్ర.. రాజస్తాన్‌పై గెలుపు

%ఐపీఎల్ )లో గుజరాత్ టీమ్ జైత్రయాత్ర కొనసాగుతోంది. వరుసగా నాలుగు విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరింది. గత రెండు మ్యాచ్‌ల్లో గెలిచి జోరుమీదున్న రాజస్తాన్ ఈ మ్యాచ్‌లో పరాజయం పాలైంది. భారీ స్కోరు ఛేదనలో తడబడింది. 58 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. గుజరాత్‌లోని నరేంద్ర మోదీ అంతర్జాతీయ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన రాజస్తాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్ మొదట బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో గుజరాత్ బ్యాటింగ్‌కు దిగింది. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 217 పరుగులు చేసింది. ఓపెనర్ సాయి సుదర్శన్ 82 పరుగులు చేశాడు.

గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 2 పరుగులకే అవుటైనా మరో ఓపెనర్ సాయి సుదర్శన్ (53 బంతుల్లో 3 సిక్స్‌లు, 8 ఫోర్లతో 82) మాత్రం తన ఫామ్‌ను కొనసాగించాడు. సిక్స్‌లు, ఫోర్లతో హోరెత్తించాడు. సెంచరీ చేస్తాడనుకునే సమయంలో తుషార్ దేశ్‌పాండే బౌలింగ్‌లో అవుటై వెనుదిరిగాడు. గుజరాత్ భారీ స్కోరులో కీలక పాత్ర పోషించాడు. టాస్ గెలిచిన రాజస్తాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్ మొదట బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో గుజరాత్ బ్యాటింగ్‌కు దిగింది. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 217 పరుగులు చేసింది. రాజస్తాన్ బౌలర్లలో ఆర్చర్, తుషార్ దేశ్‌పాండే, తీక్షణ రెండేసి వికెట్లు తీశారు. సందీప్ శర్మ ఒక వికెట్ తీశాడు

218 పరుగుల భారీ లక్ష్యంతో దిగిన రాజస్తాన్‌కు ఆరంభంలో ఎదురు దెబ్బ తగిలింది. 12 పరుగులకే యశస్వి జైస్వాల్, జాస్ బట్లర్ వికెట్లను కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో సంజూ శాంసన్ (41), రియాన్ పరాగ్ (26) ఆదుకున్నారు. కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. పరాగ్ అవుటైన తర్వాత క్రీజులోకి వచ్చిన హెట్‌మెయర్ (52) అర్ధశతకం సాధించాడు. అయితే అతడికి ఇతర బ్యాటర్ల నుంచి సహకారం కొరవడింది. దీంతో రాజస్తాన్ 19.2 ఓవరలో 159 పరుగులకు ఆలౌటైంది. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ మూడు వికెట్లు తీశాడు. రషీద్ ఖాన్, సాయి కిషోర్ రెండేసి వికెట్లు దక్కించుకున్నారు. సిరాజ్, అర్షద్ ఖాన్, ఖెజ్రోలియా ఒక్కో వికెట్ తీశారు.



# ఎన్‌టీఆర్-నీల్ మూవీ బిగ్ అప్‌డేట్ వచ్చేసింది!






యంగ్ టైగర్ ఎన్‌టీఆర్, ప్రముఖ దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న ఓ భారీ ప్రాజెక్ట్ నుంచి బిగ్ అప్‌డేట్ వచ్చింది. ఈ నెల 22 నుంచి తారక్ ఈ మూవీ షూటింగ్‌లో పాల్గొంటారని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇక ఈ క్రేజీ అప్‌డేట్‌తో ఎన్‌టీఆర్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. కాగా, ఇప్పటికే ఈ మూవీ షూటింగ్ జరుగుతున్న విషయం తెలిసిందే. డ్రాగన్ అనే టైటిల్ పరిశీలనలో ఉన్న ఈ భారీ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్, ఎన్‌టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందనున్న ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందించనున్నారు.

# 'కన్నప్ప' మూవీ రిలీజ్ డేట్ పోస్టర్ ను ఆవిష్కరించిన యూపీ సీఎం



మంచు విష్ణు హీరోగా ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కిన 'కన్నప్ప' సినిమా కొత్త విడుదల తేదీని మేకర్స్ ప్రకటించారు. ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో వివిధ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా జూన్ 27న విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు. ఇక ఈ మూవీ రిలీజ్ డేట్ పోస్టర్ ను ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ చేతుల మీదుగా ఆవిష్కరింపచేశారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ని సీనియర్ నటుడు మంచు మోహన్ బాబు, మంచు విష్ణు, ఈ చిత్రానికి కొరియోగ్రఫీ అందించిన ప్రభుదేవా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన 'కన్నప్ప' కొత్త విడుదల తేదీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. రిలీజ్ డేట్ పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం సీఎం యోగి మూవీ యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఏప్రిల్ 25న విడుదల కావాల్సిన ఈ సినిమాను వీఎఫ్ఎక్స్ పనులు పూర్తి కాని కారణంగా వాయిదా వేశారు. తాజాగా ఈ చిత్రం కొత్త విడుదల తేదీని ప్రకటించారు. ఇక ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చిన విషయం తెలిసిందే. 'కన్నప్ప'లో విష్ణు సరసన ప్రీతి ముకుందన్ నాయికగా నటిస్తోంది. మంచు మోహన్ బాబుతో పాటు మోహన్ లాల్, అక్షయ్ కుమార్, ప్రభాస్, కాజల్, శరత్ కుమార్, బ్రహ్మానందం తదితరులు ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు.



# నా కూతురు కూడా నాలాగే పెరగాలి: ఉపాసన

రామ్ చరణ్ అర్ధాంగి ఉపాసన కొణిదెల ఒకవైపు గృహిణిగా, మరోవైపు అపోలో హాస్పిటల్స్ గ్రూప్ సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) వైస్ చైర్‌పర్సన్‌గా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తాజాగా ఆమె ఒక ఇంటర్వ్యూలో కుటుంబానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు."మా అమ్మ నాకు బెస్ట్ ఫ్రెండ్" అని ఆమె అన్నారు. తాను తన గ్రాండ్ పేరెంట్స్ వద్ద పెరిగానని, వారి చేతుల్లో పెరగడం ఒక అందమైన అనుభవం అని అన్నారు. కానీ ఈ రోజుల్లో ఉమ్మడి కుటుంబాలు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు మాత్రం అత్తమామలతో కలిసి ఉండటమే ఇష్టమని తెలిపారు. తన కుమార్తె కూడా తనలాగే నానమ్మ, తాతయ్యల దగ్గర పెరగాలని కోరుకుంటున్నానని అన్నారు.అప్పుడే తన కుమార్తె వారి వద్ద నుంచి కూడా ఎంతో కొంత నేర్చుకుంటుందని ఆమె అభిప్రాయపడ్డారు. తన అత్త, మామయ్యలు తనను జాగ్రత్తగా చూసుకుంటున్నారని తెలిపారు. తాను ఇంట్లో లేని సమయంలో తన కుమార్తె మంచి వ్యక్తుల చేతుల్లో ఉందనే ధీమా ఉంటుందని చెప్పారు. తన తల్లిదండ్రులు కూడా మనవరాలి పట్ల అంతే ప్రేమను చూపిస్తారని అన్నారు. తమ కుటుంబ సభ్యులు అందరూ క్లీంకార ఎదుగుదలలో భాగమవుతున్నారని ఆమె సంతోషం వ్యక్తం చేశారు.

# 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' ఏప్రిల్ 18న విడుదల



నందమూరి కళ్యాణ్ రామ్ నటిస్తున్న 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' ఏప్రిల్ 18న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కు సిద్ధమవుతోంది. సెన్సార్ సహా అన్ని లాంఛనాలతో ఈ చిత్రం పూర్తయింది. సెన్సార్ బోర్డ్ సినిమాకి 'యు/ఎ' సర్టిఫికేట్ ఇచ్చింది. సినిమా 2 గంట ల 24 నిమిషాల రన్ టైమ్‌తో యాక్షన్, ఎమోషన్, థ్రిల్స్‌ను సమపాళ్లలో మిళితం చేస్తుంది. యాక్షన్ సన్నివేశాలు, మనసుని కదిలించే మదర్ అండ్ సన్ డ్రామా.. ప్రతి క్షణం గ్రిప్పిం గ్‌గా ఉంటుందని హామీ ఇస్తుంది. కళ్యాణ్ రామ్ బాధ్యతాయుతమైన కొడుకు పాత్ర, తల్లిగా విజయశాంతి అద్భుతమైన నటన సినిమాపై అంచనాలను పెంచేస్తాయి. దర్శకుడు ప్రదీప్ చిలుకూరి సినిమాని అద్భుతంగా తీర్చిదిద్దారు. అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్ బ్యానర్‌లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు సినిమాని అత్యున్నతంగా నిర్మించారు.

# కీర్తి రుక్మిణి ఛాన్స్ కొట్టేసింది



మహానటిగా సినీ ప్రియుల మన్నలను పొందిన కీర్తి సురేష్ నటిగా తనని తాను ప్రూవ్ చేసుకుంటూ వచ్చింది. ఎలాంటి ఛాలెంజింగ్ రోల్ అయినా కూడా తన దాకా వస్తే పాత్రలో పరకాయ ప్రవేశం చేసి అదరగొట్టేస్తుంది అమ్మడు. ఐతే పెళ్లి తర్వాత ఎవరికైనా అవకాశాలు కాస్త సన్నగిల్లుతాయన్న పరిస్థితి ఉంటుంది. ఐతే కీర్తి సురేష్ విషయంలో కూడా అలాంటిది ఉంటుందని అనుకున్నారు. కానీ ఆమెకు వస్తున్న ఆఫర్లు చూస్తే అది నిజం కాదన్నదని అర్ధమవుతుంది. ముఖ్యంగా పెళ్లైన కీర్తి సురేష్ ఒక ఆరు నెలలుగా ఎలాంటి కొత్త సినిమాకు సైన్ చేయలేదు. ఐతే ఆ టైం లో కీర్తి పని అయిపోయిందని అనుకున్నారు అందరు. కానీ వరుసగా ఆమె సైన్ చేసిన సినిమాల గురించి బయటకు వస్తున్న న్యూస్ లు చూసి అందరు షాక్ అవుతున్నారు. కీర్తి సురేష్ తెలుగులో రెండు భారీ సినిమాలకు సైన్ చేసిందని తెలుస్తుంది. కీర్తి ఇప్పటికే విజయ్ దేవరకొండతో కలిసి జత కడుతున్నట్టు టాక్. విజయ్ దేవరకొండతో రవికిరణ్ కోలా డైరెక్షన్ లో వస్తున్న సినిమాలో కీర్తి లక్కీ ఆఫర్ అందుకుంది. ఈ సినిమాలో ముందు సప్త సాగరాలు దాటి హీరోయిన్ రుక్మిణి వసంత్ ని తీసుకోవాలని అనుకున్నారట. ఆ సినిమా కన్నడలో హిట్టైనా తెలుగులో ఆమెకు సూపర్ ఫ్యాన్స్ ఏర్పడ్డారు. ఈ క్రమంలో రుక్మిణికి రౌడీ హీరో సినిమా్ఛాన్స్ వస్తుందని అనుకున్నారు. కానీ ఇప్పుడు రుక్మిణి కాదు ఆ అవకాశం కీర్తి సురేష్ కే ఇచ్చారని తెలుస్తుంది. ఇదే కాదు కీర్తి సురేష్ ఖాతాలో మరో క్రేజీ ప్రాజెక్ట్ వచ్చింది. బలగం సినిమా చేసిన వేణు యెల్దండి నెక్స్ట్ చేయబోతున్న ఎల్లమ్మ సినిమాలో కీర్తి సురేష్ ఆఫర్ పట్టేసిందట. ఈ సినిమాలో హీరోయిన్ పాత్రకు చాలా వెయిట్ ఉంటుందని తెలుస్తుంది. తప్పకుండా ఈ సినిమాలతో అమ్మడు అదరగొట్టబోతుందని టాక్. ఇవే కాదు స్టార్ లీగ్ లో తాను ఉన్నానని అనేలా అమ్మడు ప్రూవ్ చేసుకుంటుంది. తమిళ్ లో మొన్నటిదాకా సినిమాలు చేసిన కీర్తి సురేష్ తెలుగులో చివరగా భోళా శంకర్ సినిమా చేసింది. దసరాలో వెన్నెల పాత్రలో ఇంప్రెస్ చేసిన కీర్తి భోళా శంకర్ తో నిరాశపరచింది. ఇక ఆ తర్వాత నెక్స్ట్ సినిమాలతో మరోసారి ఆకట్టుకోబోతుంది.

# డీజే సిద్దుతో అట్లుంటది..!



ల సిద్దు జొన్నలగడ్డ ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా సంవత్సరాలు అవుతోంది. దాదాపు దశాబ్ద కాలం స్ట్రగుల్స్ చూసిన సిద్దుకు ఫైనల్‌గా 'డీజే టిల్లు' సినిమాతో హిట్ పడింది. యూత్‌లో ఒక్కసారిగా టిల్లు గాడు అంటూ క్రేజ్ సొంతం చేసుకున్నాడు. ఆ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో వెంటనే టిల్లు స్క్వేర్ సినిమా వచ్చింది. ఆ సినిమా కూడా మంచి విజయాన్ని సొంతం చేసుకోవడం మాత్రమే కాకుండా నిర్మాత నాగ వంశీకి భారీ లాభాలు దక్కాయి. ప్రస్తుతం టిల్లు క్యూబ్ సినిమా కు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇదే సమయంలో సిద్దు నటించిన జాక్ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. 'జాక్' సినిమా ప్రమోషన్ సమయంలో సిద్దు జొన్నలగడ్డ పలు ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. కెరీర్‌లో సక్సెస్ లేని సమయంలో చాలా మంది అవమానించారు అంటూ సిద్దు చెప్పుకొచ్చాడు. డీజే టిల్లు సినిమా షూటింగ్ సమయంలోనూ తాను కొన్ని సంఘటనలను ఎదుర్కొన్నట్లుగా చెప్పుకొచ్చాడు. డీజే టిల్లు సినిమాకు విమల్ కృష్ణ దర్శకత్వం వహించాడు. ఆ సినిమాకి స్క్రిప్ట్, డైలాగ్స్‌ను సైతం సిద్దు అందించాడు. కీలక విషయాల్లో సిద్దు ఇన్వాల్వ్‌మెంట్ కీలకంగా ఉంటుంది. డీజే టిల్లు సినిమా విజయంలో ఎక్కువ శాతం క్రెడిట్ కచ్చితంగా సిద్దు జొన్నలగడ్డకు దక్కుతుంది అంటూ మేకర్స్ చెబుతూ ఉంటారు. ఆన్ లొకేషన్ డైలాగ్స్ ఇస్తూ వచ్చేవాడట. తాజాగా సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ... డీజే టిల్లు షూటింగ్ సమయంలో నేను దర్శకుడు విమల్ పక్కన కూర్చుని గట్టిగా నవ్వుకుంటూ ఉన్నాం. అది చూసిన మేనేజర్ నిర్మాత నాగవంశీ కి ఫోన్ చేసి వీళ్లు షూటింగ్ మానేసి పక్కకు వెళ్లి నవ్వుకుంటున్నారు అని చెప్పాడట. నిర్మాతకు మేనేజర్ కంప్లైంట్ గురించి సిద్దు ఫన్నీగా చెప్పాడు. ఆ సమయంలో తాము ఏదో విషయం గురించి మాట్లాడుకోవడం లేదని, సినిమాలోని కీలక సన్నివేశంలో వచ్చే డైలాగ్‌ను అప్పటికప్పుడు రాస్తూ నవ్వుకున్నామని చెప్పుకొచ్చాడు. సినిమాలో నువ్వెళ్ల వాటర్ మిలాన్ ఆర్డర్ పెట్టుకుని చిల్ అవ్వు, ఈ శవాలను పాతి పెట్టడం నాకు అలవాటే అంటాడు హీరో. ఆ డైలాగ్‌ను దర్శకుడు విమల్‌కి చెప్పిన సమయంలో అతడు ఎక్కువగా నవ్వాడు. అది చూసి మేనేజర్ తప్పుగా అర్థం చేసుకుని మేము షూటింగ్ మానేసుకుని జోకులు వేసుకుంటున్నామని అనుకున్నాడని సిద్దు చెప్పుకొచ్చాడు. సిద్దుకు అప్పట్లో అంతగా క్రేజ్ లేదు కనుక ఏం చేసినా మేనేజర్ నుంచి అందరూ ఆయన్ను కాస్త చిన్న చూపు చూసేవారు అని దీన్ని బట్టి చెప్పకనే చెప్పాడు. ప్రస్తుతం సోషల్ మీడియాలో సిద్దు చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. సమయస్ఫూర్తితో సిద్దు చేసే వ్యాఖ్యలు, ఆయన అప్పటికప్పుడు రాసే డైలాగ్స్ బాగుంటాయని ఆయనతో వర్క్ చేసేవారు అంటూ ఉంటారు. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో రూపొందిన జాక్ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. మరి అంచనాలకు తగ్గట్లుగా సినిమా ఉంటుందా అనేది చూడాలి.

# వరుస ఫెయిల్యూర్స్‌తో కావ్య థాపర్ సైలెంట్



గత ఏడాది బాగా హడావుడి చేసిన బ్యూటీ కావ్య థాపర్ ఈ ఏడాది సైలెంట్ అయ్యింది. ఫ్లాప్స్ ఆమె కెరీర్ పై గట్టి దెబ్బే వేశాయి. స్టార్ హీరోలతో జోడీ కట్టినప్పటికీ ఇప్పుడు ఛాన్సుల కోసం వెయిట్ చేస్తోంది. ఈ మాయ ప్రేమేమిటోతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన కావ్య బేబీ ఈ ఏడేళ్లలో పది సినిమాలు కూడా చేయలేకపోయింది. కోలీవుడ్, బాలీవుడ్‌లోకి స్టెప్ ఇన్ అయినా పెద్దగా కలిసి వచ్చిందీ ఏమీ లేదు. ఏక్ మిని కథ, పిచ్చైకారన్ చిత్రాల్లో మంచి ఫెర్ఫామెన్స్ చూపించడంతో టాలీవుడ్ స్టార్ హీరోలతో నటించే ఛాన్సులు కొల్లగొట్టింది కావ్య. అప్పటి వరకు ఏడాదికి ఒక్క మూవీ చేసుకుంటూ వచ్చిన భామ లాస్ట్ ఇయర్ నాలుగు సినిమాలతో పలకరించింది. రవితేజ ఈగల్, సందీప్ కిషన్ ఊరు పేరు భైరవకోన, రామ్ డబుల్ ఇస్మార్ట్, గోపీచంద్ విశ్వమ్‌లో గ్లామరస్ రోల్‌లో కనిపించింది కానీ ఊరు పేరు భైరవ కోన మినహా మిగిలివన్నీ డిజాస్టర్లు. ఈ హ్యాట్రిక్ ఫ్లాప్స్ ఆమె కెరీర్‌పై గట్టి దెబ్బేశాయి. పేలవమైన స్క్రిప్ట్స్ కావ్యను ఫేడవుటుకు దగ్గర చేశాయి. విశ్వం తర్వాత కాస్త గ్యాప్ తీసుకునేందుకు వెకేషన్స్‌కు వెళ్లిన కావ్య థాపర్ మళ్లీ కెరియర్ పై ఫోకస్ చేస్తోంది. ఓ సినిమాకు కమి-ట్టైనట్లు- టాక్. ధమాకా దర్శకుడు త్రినాథ రావు నక్కిన అప్ కమింగ్ ప్రాజెక్టులో ఓకే అయినట్లు- టీఎఫ్ఐలో బజ్ నడుస్తోంది. హవీష్ హీరోగా తెరకెక్కుతోన్న ఈసినిమా ఇప్పటికే సెట్స్ పైకి వెళ్లినట్లు- సమాచారం.